THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

---

Third day of the Fourth Session of the
Andhra Pradesh Legislative Assembly.

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 11th February, 1970.

The House met at Half-Past-Eight of the Clock.

(*Mr. Speaker in the Chair*)

## CONDOLENCE MOTION

*re*: DEMISE OF SRI B. V. GURUMURTHY, M. L. A.

Mr. Speaker :—I am extremely sorry to announce the sudden demise of Sri B. V. Gurumurthy, due to heart failure last night at about 12.00 mid night. I request the leader of the House to move the condolence motion.

Sri K. Brahmananda Reddy :—Sir, I beg to move the following Condolence Motion :

"This House places on record its deep sense of sorrow at the demise of Sri B. V. Gurumurthy, Member, Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Mr. Speaker :—Motion moved.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అధ్యక్షా, ఇప్పుడే తమరు చెప్పినట్లుగా, ఆకస్మాత్తుగా అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో గురుమూర్తిగారికి సడెన్‌గా హార్ట్ ఎటాక్ రావడం, వెంటనే వారిని ఆసుపత్రికి తీసుకుపోవడం, అప్పుడే కోలుకోడానికి అవకాశం లేకుండానే. వారు మరణించడం చాలా విషాదమైన వార్త. తెల్లవారుజామున సుమారు రెండు గంటలకు నాకు టెలిఫోను వచ్చింది. నేను వెంటనే సికిందరాబాదులోని వారి స్వగృహానికి వెళ్లాను. అప్పటికే చాలామంది స్నేహితులు వచ్చారు. అధ్యక్షా, మిత్రులు గురుమూర్తిగారు రాజకీయ రంగంలోను, సాంఘిక రంగంలోను అనేకమైన ముఖ్యమైన పాత్రలు నిర్వహించి దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అంధ్ర ప్రజల విశ్వాసానికి పాత్రులైనారు. వారు అనేక కళాశాలలో మద్రాసు యూనివర్శిటీ కళాశాలలో కూడా చదువుకున్నారు. సికింద్రాబాదు మేయరుగా కొన్ని సంవత్సరాలు

పనిచేసారు. తరువాత 1953 నుంచి 1956 వరకు పార్లమెంటులో సభ్యులుగా ఉన్నారు. 1957 జనరల్ ఎలక్షన్లనుంచి సికిందరాబాదు కంటోన్మెంటు ఏరియాను రిప్రెజెంటు చేస్తూ అప్పటినుంచి ఇప్పటివరకు ఆ ఏరియాను వారు రిప్రెజెంటుచేస్తూ వచ్చారు. 1962 లో మంత్రివర్గం యేర్పడినప్పుడు వారు మంత్రివర్గ సభ్యులుగా ఎన్నుకోబడడం మనందరకు విదితమే. వారు సుమారు 7 సంవత్సరాలు మంత్రిత్వం నిర్వహించినారు—లేబరు, ఇండస్ట్రీస్, ట్రాన్స్‌పోర్టు పోర్టుఫోలియోలు ఆయన నిర్వహించారు. కడు సమర్థతతో ఆయన నిర్వహించినారు. ఆయన లేబరు పోర్టుఫోలియో నిర్వహించినప్పుడు అనేకమంది గౌరవసభ్యుల అభిప్రాయాల ప్రకారం లేబరుకుకూడా సంఘంలో సరియైన స్థానం ఉండాలని వేతనాలు విషయంలోను ఇతర విషయాలలోను ఆయన గట్టిగా కృషి చేసిన సంగతి మనకందరకు తెలుసు. దురదృష్టవశాత్తు మన రాష్ట్రంలో వచ్చిన ఏజిటేషను కొంతకాలం జరిగిన తరువాత వారికి కొంతమంది మిత్రులైతేనేమి, స్నేహితులైతేనేమి చెప్పిన సలహాలు అనుకోండి, ఉన్న ఇబ్బంది అనుకోండి, ప్రెషర్ అనుకోండి, జూన్ మాసంలో వారు రాజీనామా పెట్టిన సంగతికూడా మనకందరకు తెలుసును. ఐనప్పటికి వారు మొట్టమొదటనుంచి దేశంయొక్క రాష్ట్రంయొక్క సమగ్రతకు పాటుపడిన స్నేహితులు. పూర్వపు హైదరాబాదు రాష్ట్రంలోకూడా ఆ ఉద్యమంలో ఆయన తగిన పాత్రను నిర్వహించినారు. రామానందతీర్థగారి రాష్ట్ర కాంగ్రెసులో ఆయన ప్రధాన కార్యదర్శిగా వుండి కార్యక్రమాలు నిర్వహించినారు. మన పి.వి. నరసింహారావుగారి సహాచరులుగా ఉండి నిర్వహించిన సంగతి చాలామంది స్నేహితులకు తెలుసును. మన రాష్ట్రానికి అదృష్టమా అంటూ—ఇంకా రెండు మాసాలు పూర్తి కాలేదు—డిసెంబరు మాసంలో ఆయన రాష్ట్ర కాంగ్రెసు సంఘానికి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం, తదాది మాలో ఏర్పడిన భేదాభిప్రాయాలు కారణంగా అనేక జిల్లాలను మేము టూర్ చేయవలసి వచ్చింది. పోయిన నెల 19 తారీఖునుంచి నిర్విరామంగా నెలాఖరువరకు ఆరేడు జిల్లాలు ఉదయంనుంచి సాయంత్రంవరకు తిరిగి అనేక సభలలో పాల్గొనడమే కాకుండా అనేక ఉపన్యాసములు చెప్పడమే కాకుండా అనేక వందల మైళ్లు ప్రయాణం చేయడమే కాకుండా అర్థరాత్రివరకు తెల్లవారుజామువరకు కార్యక్రమాలు నిర్వహించడంవల్ల కొంతవరకు వారికి ఉన్న ఆరోగ్యం దెబ్బతిన్నదేమో అనుకుంటే పొరపాటుకాదు అనుకుంటాను. ఐనప్పటికి వారు కార్యక్రమాలు నిర్వహించడంలో కడు శ్రద్ధ చూపించి మాకు మార్గదర్శకులుగా ఉంటూ మాకు నాయకత్వం వహించి రాష్ట్ర పురోగమనానికి తోడ్పడిన పెద్దలు గురుమూర్తిగారు. అనేకమంది స్నేహితులతో నిన్న మధ్యాహ్నం కూడా లాబీలో చక్కగా మాట్లాడిన సంగతి చాలామంది స్నేహితులకు తెలుసును. వారికి 53 సంవత్సరాలు—చాలా చిన్న వయస్సు అని చెప్పాలి. వారు ఆకస్మాత్తుగా చనిపోవడం మన రాష్ట్రానికి తీరనిలోటని వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను. గౌరవ సభ్యులందరు తమ రెస్పెక్ట్సను మనలను వదలివెళ్ళిన నాయకునికి అందచేయడానికి వీలుగా ఈ సభను వాయిదా వేయాలని అధ్యక్షులను కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి (డోర్నకల్) :— అధ్యక్షా, మిత్రులు గురుమూర్తిగారి మరణవార్త ఉదయంవరకు ఒక పిడుగులాగ వచ్చింది. మన ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న అందరూ కూడా దిగ్భ్రాంతి చెందారు. ఆకస్మాత్తుగా చిన్న వయసులోనే అకాల మరణానికి గురికావడం ఎంతో బాధాకరంగా వున్న విషయం చూస్తూనే వున్నాం. వారు కేవలం రాజకీయ రంగంలోనేకాదు. అన్ని రంగాలలోకూడా, ఏ రంగంలో ప్రవేశించినప్పటికి నిస్వార్థముతో పని చేసినారని చూస్తూనే ఉన్నాము. లేబరు ఫీల్డులో, ట్రేడ్ యూనియన్ ఆర్గనైజేషన్‌ను ఆర్గనైజ్ చేయడంలో, హిందీ ప్రచారసభలో పాల్గొనడం ఏ కార్యక్రమం నిర్వహించడానికిగాని స్పోర్ట్స్ ఫీల్డులో హాకీ అసోసియేషన్‌కు అధ్యక్షులుగా వుండి నిర్వహించడంగాని అనేక కార్యక్రమాలు ఏ కార్యక్రమం అప్పచెప్పినప్పటికి దానిని ఎంతో పట్టుదలతో నిస్వార్థంతో ఆ విధముగా చేస్తూ వచ్చిన వ్యక్తి. అంతేకాదు. వారు సికిందరాబాదు నగర కార్పొరేషనుకు మేయరుగా వుండి సికిందరాబాదు పట్టణానికి ముఖ్యంగా బీద ప్రజానీకానికి ఏ విధముగా సేవ చేయాలనో ఆ విధముగా సేవచేస్తూ వచ్చినారు. ముఖ్యంగా సికిందరాబాదు పౌరులు యిప్పటికీ మరిచిపోరు అని మరొకసారి మనవిచేస్తున్నాను అంతేకాదు, వారు కాంగ్రెసులో ప్రవేశించినప్పటికి పోరాటసమయంలోకూడా స్వాతంత్ర్యం ఎట్లా సాధించడానికి ప్రయత్నం చేయాలి, నైజామ్ గవర్నమెంటుకు వ్యతిరేకంగా ఏ విధముగా ప్రయత్నం చేయాలి అనే దానిలో ముఖ్యపాత్ర వహించి ప్రయత్నం చేసిన వ్యక్తి. సికిందరాబాదు డిస్ట్రిక్ట్ కాంగ్రెసు కమిటీకి వారు అధ్యక్షులుగా ఉండి కాంగ్రెసు సంస్థను పటిష్టం చేయడానికి వారు ప్రయత్నం చేసినారు. తరువాత హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి కార్యదర్శిగా వుండి ఆ కార్యక్రమాన్నికూడా నిర్వర్తించిన వ్యక్తి. తరువాత రాజ్యసభలో మెంబరు కావడం, పార్లమెంటులో వారు యాక్టివ్‌గా ఉండి డిబేట్సులో పాల్గొంటూ రాష్ట్ర సమస్యలను పార్లమెంటులోకి తీసుకు రావడానికి ప్రయత్నం చేసినారు. వారు తరువాత 1962వ సంవత్సరంలో క్యాబినెట్టులో చేరడం వారితో క్యాబినెట్టులో 6 సంవత్సరాలు కలిసి పనిచేయడానికి నాకుకూడా అవకాశం దొరికింది. ఎంత అన్‌అస్యూమింగ్‌గా ఉన్నప్పటికి కార్యక్రమం సక్రమంగా నిర్వహించడానికి ప్రయత్నంచేసి మిత్రునిలాగ అభిప్రాయభేదం ఉన్నప్పటికికూడా ఒక మంచిమిత్రుని విధముగా ప్రవర్తించి చర్చించి అభిప్రాయభేదం తీర్చడానికి ప్రయత్నం చేస్తూ వచ్చినారుకాని ఒక ధోరణిలో మాత్రం ఎన్నడూ చేయలేదని చెప్పడానికి మనస్సులో ఎంతో బాధ కలుగుతున్నది. వారు 6 సంవత్సరాలు సంజీవరెడ్డిగారి క్యాబినెట్‌లో, బ్రహ్మానందరెడ్డిగారి క్యాబినెట్‌లో కృషిచేసిన తరువాత మళ్ళీ రెండు సంవత్సరాలు ఈ క్యాబినెట్‌లో కూడా ఏ విధముగా ప్రయత్నం చేస్తూ వచ్చినారో అందరం చూసినాము. అన్నింటికంటె ముఖ్యం ప్రజల అభిప్రాయానికి తలఒగ్గినారు. దానిగురించి పత్రికానాయకులు చెప్పినారు. ప్రజల అభిప్రాయాన్ని అనుసరించి క్యాబినెట్ పదవికి రాజీనామా పెట్టి ప్రజలయొక్క మన్ననలను పొందడానికి ప్రయత్నంచేస్తూ మన అందరికికూడా ఒక ఉదాహరణగా కనిపించినారు. ప్రజల అభిప్రాయానికి ఎప్పటికైనా తల ఒగ్గవలసినదేనని బాధ్యత వహించి ముందడుగు వేసినారు ఇదికాక వారు ఈ మధ్యనే రాష్ట్ర కాంగ్రెసు

కమిటికి అధ్యక్షులుగా అయి ఆ విధముగా ప్రయత్నంచేస్తూ వచ్చినారు. ఆ సంస్థను బలపరచడానికి ప్రయత్నం చేస్తూనే వచ్చినారు. అయితే రాజకీయంలో ఉండేవారికి ఇతర వృత్తులలో ఉండేవారికి ఒక భేదం మాత్రం కనిపిస్తున్నది. ఇతర వృత్తులలో ఉండేవారు అస్వస్థతగా ఉన్నప్పుడు శరీరారోగ్యం కాపాడుకోడానికి ప్రయత్నం చేస్తారు. రాజకీయంలో ఉండేవారిని మొదటినుంచి చూస్తూనే ఉన్నాం. శరీరారోగ్యంకూడా చూసుకోకుండా పనిచేసే వ్యసనం రాజకీయ వ్యవహారం అని అనిపిస్తూ వున్నది. శరీరారోగ్యం సక్రమంగా లేకపోయినప్పటికి రాత్రింబవళ్లు ఆ విధముగా తిరుగుతూ వచ్చినారు. కనుకనే వారికి తొందరలో మృత్యువు వచ్చిందంటే అది అతిశయోక్తి కాదు. వారు మనమధ్య లేకపోవడం ఎంతో లోటుగా కనిపిస్తున్నది. వారి ఏదయితే ఆశయము మిత్రత్వం చూపిస్తూ వచ్చినారో మిత్రత్వభావాన్ని ఏ విధముగా కొనసాగించడానికి ప్రయత్నం చేయవలసి ఉంటుందో మన అందరంకూడా దానిని గ్రహించి అమలుపరచడానికి ప్రయత్నం చేసినప్పుడు వారి ఆత్మకు పూర్తిగా శాంతి కలుగుతుంది. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను హృదయపూర్వకంగా బలపరుస్తూ గురుమూర్తిగారి కుటుంబానికి మనం సానుభూతిని తెలుపుతున్నాము. యీ తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. తీర్మానం పాసయినతరువాత సభను వాయిదా వేయవలసినదని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. రత్నసభాపతి (రాజంపేట) :— అధ్యక్షా, ప్రొద్దుట గురుమూర్తిగారి మరణవార్త రేడియోలో విన్న తరువాత నిజంగా చాలా బాధపడడమే కాకుండా అప్పటినుంచి యింతవరకు కూడా నిజంగా వారు మరణించారని నమ్మడము కూడా చాలా కష్టంగా ఉంది. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు వారు నిన్న లాబీస్‌లో చాలమంది ఫ్రెండ్స్‌తో మాట్లాడడం కూడా చూడడం జరిగింది. అటువంటి మరణవార్త రామచంద్రారెడ్డి గారు చెప్పినట్లు మనకు పిడుగులాగ వచ్చింది. గురుమూర్తిగారితో నాకు పరిచయం 1956 సంవత్సరంనుంచి ఉంది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటినుంచికూడా వారియొక్క గుణగణాలను తెలుసుకొనడానికి అవకాశం కలిగింది. ప్రత్యేకించి 1967 ఎలక్షన్ అయిపోయిన తరువాత వారు మంత్రిగా వచ్చిన తరువాత వారితో మరీ సన్నిహితంగా పరిచయం కలిగింది. వారి జీవితచరిత్ర అంతా కూడా మనం ఆలోచన చేసి చూస్తే ప్రతి సంఘటనలో కూడా వారి నిస్వార్థ త్యాగశీలత దృష్టాంతంగా కనిపిస్తుంది. వారిని గురించి మన ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకులు ఎక్కువ పరిచయం ఉండడంవల్ల చెప్పారు. కాని నేను ఒకటి, రెండుమాత్రం చెప్పకోదలచుకున్నాను ప్రత్యేకించి తెలంగాణా ఉద్యమం వచ్చిన తరువాత వారు ఏది నమ్మారో, ఏది విశ్వసించారో, ఆ విశ్వాసాన్ని అంటిపెట్టుకుని ఏ త్యాగానికైనా పూనుకున్న వ్యక్తి అని రుజువు చేసుకున్నారు. చాలా వ్యతిరేకమైన పరిస్థితిని ఎదుర్కొన్నారు. సర్వసాధారణంగా అవమానకర సంఘటనలను ఎదుర్కొనవలసిన పరిస్థితిలో అటువంటి విపత్కర పరిస్థితిలో, వ్యతిరేక పరిస్థితిలో తమ నమ్మకాన్ని విశ్వాసాన్ని అంటిపెట్టుకొని ఎదుర్కొన్నారు. ఆ తరువాత మంత్రి పదవి త్యాగం చేయవలసిన పరిస్థితి వచ్చి

నప్పుడు ఏదో కేవలం తాత్కాలికంగా త్యాగం కాకుండా శాశ్వతంగా అధికారాన్ని త్యాగం చేసి తమ విశ్వాసాన్ని రుజువుచేసుకున్నారు. ఆశయాల కోసం తమ విశ్వాసాల కోసం ఆదర్శాలను ప్రజలలో ప్రచారం చేసుకోవడానికి పదవి త్యజించిన వ్యక్తి చాల అరుదుగా కనిపించుతారు. ఆ తరువాత వారిపార్టీలో వచ్చినటువంటి పరిస్థితులలో పరిణామాలలో వారు అధ్యక్షత వహించడం చాలా సాహసం. ఆ సాహసాన్ని చేసి ఆఖరుక్షణంవరకు ఉండి జీవితాన్ని అర్పించి వారు చేసినటువంటి త్యాగాన్ని ముఖ్యంగా ఈరోజు కొనియాడవలసిన అవసరం ఉంది. వారు గతించినారని నమ్మడానికి కష్టంగా ఉంది. అయినప్పటికి ఆయన చూపించిన ఆదర్శములు ఆశయములు నిలబెట్టుకొనుటలో మార్గదర్శకులు. ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ ప్రతిపక్ష నాయకులు ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు ఈ సమావేశాన్ని ఈరోజు వాయిదా వేస్తారని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు పెట్టినటువంటి తీర్మానాన్ని చాలా హృదయభారంతో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. ఈ రోజు ఉదయం రేడియోలో వార్త విన్నప్పుడు అందరికీ కూడా చాలా దిగ్భ్రాంతి కలిగించింది. ఎందుకంటే నిన్న యిక్కడ శాసనసభలో కూడా వారిని యిక్కడ అందరం చూడడం తటస్థించింది. గురుమూర్తి గారిని గురించి నాకు స్వయముగా ఏమీ తెలియకపోయినప్పటికి యిక్కడ శాసనసభ్యులుగానూ మంత్రిగానూ ఆంధ్రదేశం మొత్తంపైన వారు వివిధరంగాలలో, లోగడ నైజాంసంస్థానములో పోరాట సందర్భంలోనైతేనేం, తరువాతనయితేనేం అనేక రంగాలలో వారు చేసినటువంటి కృషిని గురించి ప్రజలు చెప్పారు. అటువంటి ప్రజ్ఞాశాలి. బహుముఖమైన కార్యక్రమాలు సాగించి కాంగ్రెస్ సంస్థలో మొదటినుంచి చివరదాకా పనిచేస్తూ ఉన్నటువంటి వారు చనిపోవడం చాలా బాధాకరమైనవిషయం. చాలా తక్కువ వయసులో చనిపోవడం నేను చాలా విచారిస్తున్నాను. అయితే ప్రత్యేకంగా నాకు తెలిసినంత వరకు అందరితో కూడా సన్నిహితులుగా వుండడం వారి ప్రత్యేకతగా అనిపిస్తున్నది. మాలో ప్రతిపక్షానికి చెందినవారైనా ఇతరులు ఎవరైనా కూడా వారి దగ్గరకు వెళ్ళి అడిగినప్పుడు తమకు చాతనయినంత వరకు కూడా అనేకమైన విషయాలలో సామాన్య ప్రజలకు కార్మికులకు సంబంధించిన విషయాలలో కూడా చేతనైనంత వరకు సేవ చేస్తూ నేవచ్చారు. అనేక సందర్భాలలో ట్రిబ్యునల్స్ అడ్జూడికేషన్స్ ఇట్లాంటి సందర్భంలో కార్మిక మంత్రిగా ఉన్నప్పుడు వారి సేవ కొనియాడతగినదిగా కనిపించినది. వారు కొన్ని కార్మిక సభలలో ఉపన్యసించిన సందర్భంలో నేను ఉండడము తటస్థించినది. దూషణ వాక్యాలు యితరులు చెప్పినప్పటికి ఓర్పుతో సమన్వయము చేసుకుంటూ రావడము వారిలో ఉన్న గొప్ప విశేషము, వారు తన సంస్థలో చేతనైన శక్తితో సేవ చేసినందుకు అందరూ గర్వించదగినది. వారు చనిపోవడము మన అందరికి ఎంతో బాధ కలిగిస్తున్నది. వారి కుటుంబానికి మా పార్టీ తరఫున గాఢ సంతాపాన్ని అందజేస్తున్నాము.

శ్రీ ఆర్. సత్యనారాయణ (నర్సపూర్) :—అధ్యక్షా, గురుమూర్తి గారి మరణ ఈ వార్త ఈరోజు ఉదయము రేడియోద్వారా విని నిర్ఘాంతపోయాము. నిన్న వారిని శాసనసభలోను, లాబీలోను చూడడము తటస్థించినది. కాని ఈ రోజున వారికి జోహార్లు అర్పించేపరిస్థితి ఏర్పడినది. వ్యక్తిగతంగా నాకు ఎక్కువ పరిచయము లేకపోయినా ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు రాజకీయ రంగంలోగాని మరో రంగంలోగాని తానునమ్మిన ఆశయాలకోసం, సిద్ధాంతలకోసం చివరవరకు నిలబడ్డారు. 53 సంవత్సరాల వయస్సులోనే ఆయన మరణించడం రాష్ట్రానికి ఒక రకముగా లోటుగా భావించవచ్చును. ఆయన నిర్వహించిన శాఖలో మేము కొన్ని సమస్యలపైన వారివద్దకు వెళ్ళినప్పుడు వారు చాలా ఉదారముగా వ్యవహరిస్తూ సహకరిస్తూ వచ్చారు. నిరాడంబర వ్యక్తి. వారు నైజాము ప్రభుత్వానికి వ్యతిరేకముగా జరిపిన పోరాటము, జాతీయ ఉద్యమములో వారు నిర్వహించిన పాత్ర మరుపురానిది. ప్రతి వారు చనిపోతారు కాని రాజకీయ పార్టీలలో వున్న నాయకులు, కార్యకర్తలు తమ కుటుంబము కంటె దేశము ప్రధానమని, ప్రజలు క్షేమము ప్రధానమని అనుకొంటారు. గురుమూర్తి గారు తమ శరీర ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయని వ్యక్తి. అటువంటివారు మరణించడం చాల విచారకరమైన విషయము. ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానముతో పూర్తిగా ఏకీభవిస్తూ, వారి మరణానికి విచారాన్ని తెలియచేస్తూ వారి కుటుంబానికి మా పార్టీతరఫున సంతాపాన్ని తెలియచేస్తున్నాను.

శ్రీ టి. యస్. మూర్తి (వరంగల్) :—అధ్యక్షా, గురుమూర్తి గారి మరణముచాల ఘోరమైన వార్త. వారు చాలా కాలముగా నాకు మిత్రులు. చాలా సన్నిహితముగా తెలుసు. వారి గుణగణాలను చెప్పడము కష్టము. వారియందు అమితమైన ప్రేమ ఉండేది. సంపన్న కుటుంబములో పుట్టినప్పటికీ కార్మికవర్గాలతో అతి సన్నిహితముగా వుండి వారి మన్ననలను పొందగలిగారు. జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంటుగా, సిటీ మేయరుగా వుండి, యింకా అనేక ప్రజా సేవా కార్యక్రమాలలో పాల్గొని ప్రతిభనుచూపించి, ప్రజల మన్ననలను పొందిన వ్యక్తి. ఒక వ్యక్తి తనయొక్క విశ్వాసాలకోసం ఏ విధంగా బలి అయిపోతారనేది వారి జీవితమే నిదర్శనము. ఎవ్వరికీ లొంగలేదు. ఒకవైపున అవాంఛనీయమైన వత్తిడులు, మరొకవైపున తాను నమ్మిన విశ్వాసము. ధైర్యంతో కన్విక్షన్స్ కోసము నిలబడ్డము కష్టము. వారు మాలాంటి వారికి ఒక ఎగ్జాంపుల్ అని చెప్పగలను. రాష్ట్రము సమైక్యముగా వుండాలనే విషయములో ప్రజల రాళ్ల దెబ్బలకు గురి అయినారు. ఈ రోజుకు తన ప్రయత్నములో అదే విధమైన వత్తిడులకు లోను అయినారు. అయినప్పటికీ ధైర్యముగా నిలబడ్డారు. మంత్రిపదవికి రాజీనామా యిచ్చారు. ఎటువంటి వత్తిడులకు లొంగకుండా ప్రచారము చేశారు. ఆ ప్రచారములోనే మరణించారు. హృదయములో వున్న ఆవేదన అటు వత్తిడులు, యిటు మనస్సులో వున్న కన్విక్షన్స్‌కు మధ్య వున్న సంఘర్షణలో బలి అయిపోయారని నేను పూర్తిగా నమ్ముతున్నాను. శరీర ఆరోగ్యము పాడైనప్పటికీ వేరు ప్రతిపక్షాలు, కన్విక్షన్స్ కోసము నిలబడిన వ్యక్తి. ఆయన పేరు చిరస్థాయిగా వుంటుందని నా నమ్మకము.

Mr. Speaker:—Sir, it can be truely said of this patriot that he really died in harness. దాన్ని గురించి ఏ విధమైన సందేహం లేదు. తాను నమ్మిన విశ్వాసము కోసము ప్రాణాలను అర్పించిన మహానుభావుడు. వ్యక్తిగతముగా నాకు వారియందు వున్న ప్రేమభావమువల్ల నేను ఎక్కువగా చెప్పలేకుండా వున్నాను. వరంగల్ రావలసినదని 15, 20 రోజుల క్రింతం వారిని నేను కోరివున్నాను. తప్పకుండా వస్తాను అన్నారు. కాని ఆ అవకాశము జారి పోయినది. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానముతో ఏకీభవిస్తూ నా తరపున, మా పార్టీ తరపున వారి ఆత్మకు శాంతిని కలుగచేయాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి మా సంతాపాన్ని తెలియచేస్తున్నాను.

శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు (విజయవాడ-ఈస్టు):—అధ్యక్షా, ఇంత ఘోరమైన విషాదవార్త నేటి ఉదయము వినవలసిన దురదృష్టము మనకు వున్నదని ఎవ్వరూ ఊహలోకూడా అనుకోలేదు. ఈరోజు ఉదయము 6 30 గంటలకు గురుమూర్తిగారు చనిపోయారనే వార్త విని నమ్మలేకపోయాము. వెంటనే టెలిఫోన్ చేశాను. కాని దానికి రెస్పాన్స్ లేదు. పి. టి. ఐ. వారు చెప్పి నందువల్ల గురుమూర్తిగారి గృహానికి వెడితే అక్కడి దృశ్యాలు హృదయ విదారకమని వేరే చెప్పవలసిన పని లేదు. సామాన్య స్త్రీలు క్యూలో నిలబడి ఆప్తులను కోల్పోయినట్లు చూడడము జరిగింది. అంటే గురుమూర్తి గారు అంత చిన్నవయస్సులోనే ప్రజల విశ్వాసాన్ని అంతకన్నా ప్రేమను చూరగొన్నారో వేరే చెప్పవలసిన అవసరంలేదు. వ్యక్తిగతముగా వారు నాకు స్నేహితులు. వారు సికింద్రాబాదుకు మేయరుగా వున్నప్పటి నుంచి నాకు తెలుసు. స్నేహపాత్రులు. విశ్వాసపాత్రులు. 1962 నుంచి వున్న మంత్రి వర్గములోని మంత్రులలో ఎవరినుంచి నాకు పూర్తి సహకారము లభించినది అంటే అది గురుమూర్తిగారి నుంచే అనిచెప్పడం యథార్థము. 1967 డిసెంబరులో మినిమమ్ వేజెస్ సెంట్రల్ అడ్వైజరీ కమిటీ సభలకు హాజరయినప్పుడు గురుమూర్తిగారి కృషి ఆంధ్రప్రదేశ్‌కి ఎంత కీర్తిగడించినదో తెలుసుకోగలిగాము. ఇండియన్ యూనియన్‌లో అన్ని వర్గాలవారికి న్యాయం చేయడానికి కృషిచేసిన రాష్ట్రమంత్రి ఎవరు అన్నప్పుడు అక్కడ జరిగిన ఉపన్యాసాలవలన గురుమూర్తి గారు అని తెలిసి నేను ఎంతో గర్వించాము. వెంటనే అది ముఖ్యమంత్రిగారికి చెప్పడము జరిగింది. మిత్రులు చెప్పినట్లు ఆయనలో ఏమాత్రము కోపములేదు. ఎప్పుడుచూచినా స్మైలింగు ఫేస్. ఎవరయినా వారిదగ్గరకు కోపంతో వెడితే వారి కోపాన్ని తీసివేసే స్వభావము వారిది. చిన్నవయస్సులోనే బాధ్యతగలిగిన పదవులను విజయవంతముగా నిర్వహించారు. శత్రుత్వము చాల తక్కువ. అధికారములో వున్న వారికి శత్రువులు ఎక్కువగా వుంటూవుంటారు. కాని ఆయన అదృష్టమేమిటో అధికారంలో వుండికూడా చాలా తక్కువమంది శత్రువులు వున్నారు. అటువంటి మిత్రుని ఈరోజు కోల్పోవడం చాలా దురదృష్టకరమైన విషయం. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు ఈనాటి ఈ కల్లోల వాతావరణంతో వారి మరణం తీరనిలోటు అనడం అతిశయోక్తి కాదు.

నిస్వార్థం, త్యాగం కల్గిన వ్యక్తి పోవడం తీరనిలోటు. తెలంగాణా ఉద్యమం ప్రారంభం అయిన తరువాత వారిని అనేక పర్యాయాలు కలవడం జరిగింది. ఎప్పుడూ బాధపడుతున్నట్లు కన్పించేవారుకాదు. ఇంటర్నల్ బాధ శరీరాన్ని బాధిస్తుంది. ఇటీవల పర్యటనలవల్ల వారు చాలా కష్టపడ్డారు. హఠాత్తుగా హార్ట్ ఎటాక్ వచ్చి డాక్టర్స్ చూసే అవకాశంకూడా లేకుండా వారు మరణించారు. అలాంటి త్యాగనిరతులు. కీర్తి ప్రతిష్టలు కలవారు పోవడం మన దురదృష్టం. వారి ఆత్మకు శాంతి కలుగుగాక అని ప్రార్థిస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ, ఈ సభను వాయిదావేయడంతోపాటు ప్రభుత్వం ఈరోజు హాలిడే డిక్లేర్ చేయడం సముచితంగా వుంటుందని. అది వారిపట్ల గౌరవం చూపినట్లుగా వుంటుందని భావిస్తున్నాను.

శ్రీ ఆర్. మహానంద (దర్శి) :—అధ్యక్షా, సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని హృదయభారంతో బలపరుస్తున్నాను. వారు ఎంత నిరాడంబర వ్యక్తులో అందరకూ తెలుసు. వారు మంత్రిగావుండి, ఇక్కడి క్యాంటీన్‌కు వచ్చి స్వయంగా టోకెన్స్ తీసుకొని కాఫీ తీసుకొనేవారు. వారు చకచకా ఎసంబ్లిలో నడుస్తూ చిరునవ్వు నవ్వుతూ వుండేవారు. వారి ఆకస్మిక మరణం ఎంతో ఆశ్చర్యాన్ని, బాధను కల్గించింది. వారి మరణం ఒక హెచ్చరికగా తీసుకోవలసివుంది. మరునిముషంలో ఏమి జరుగుతుందో తెలియదుకదా. బ్రతికివున్నంతవరకు నీతి న్యాయంతో బ్రతకాలి. నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేక పోరాటంలో, జమీందారీ వ్యతిరేక పోరాటంలో వారు ఎంతో ధైర్యంగా పనిచేసి దాశ్య శృంఖలాలనుండి విముక్తి కలుగచేయటానికి పోరాడారంటే ఎంత గొప్పవ్యక్తో అర్థం అవుతుంది. వారిని ఎన్నిసార్లు కలుసుకున్నా ఎంతో ఆప్యాయతతో మాట్లాడుతూ జవాబులు ఇచ్చేవారు. బ్యాంక్స్ నేషనలైజేషన్ విషయంలోకూడ వారు దానిని బలపరుస్తూ దాని ప్రచారానికి పూనుకున్నారు. ఇలా అకస్మాత్తుగా మరణించడం చాలా విచారకరమైన విషయం. సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మా పార్టీ తరపున బలపరుస్తూ వారి కుటుంబానికి మా సానుభూతి తెలియచేస్తున్నాను.

شری احمد حسین (سیتارام باغ) - جناب صدر - موت کے بے رحم ھاتوں نے بڑے بڑے لوگوں کو اس دنیا سے اٹھا لیا۔ کل کا دوست اور ساتھی آج مرحوم کہلا رہا ھے۔ آج صبح ساڑھے پانچ بجے ھماری میونسپل کارپوریشن کے ڈپٹی مئیر کا ٹیلیفون میرے پاس آیا - جیسے ھی اون کے مرنے کی اطلاع ملی دل کو ایک صدمہ پہونچا۔ میں پہلے سے ھی تھوڑا سا دل کا مریض ھوں - جب یہ خبر سنا تو میرے دل کو دھکا سا لگا - مجھے انتہائی افسوس ھوا کہ کل تک جو ھمارا دوست تھا وہ آج مرحوم کہلاتا ھے کیا موت ایسے لوگوں کا بھی پیچھا کرتی ھے جو دنیا میں نیکیاں کرتے ھیں - میری اون کی ملاقات بیس سال پہلے سے تھی جبکہ میں پالیٹیکس میں بھی داخل نہیں ھوا تھا - جب کبھی اون سے ملاقات ھوئی وہ مسکراتے ھوئے بات کرتے اونھیں غصہ کبھی نہیں آتا - اگرچیکہ وہ ایک بڑے عہدہ پر تھے - لیکن وہ بالکل فیل نہیں کرتے

تھے کہ وہ ایک بڑےآدمی ھیں - کوئی بھی بچہ اگر اونکی سفارش کے لئے آتا تو مسکراتے ہوئے اپنے پی - اے سے کہتے کہ فلان صاحب سے ٹیلیفون ملاؤ- وہ یہ نہیں غور کرے کہ میں اتنے بڑےعہدہ پرھوں کیسے ایک معمول عہدہ‌دار کو ٹیلیفون کروں - ان ٹیلیفون پر ھمیشہ یہ جملہ ہوتا۔ This side Gurumurthy speaking وہ ھمیشہ کہتے کہ اگر میرے کہنے سے کسی غریب آدمی کا کام نکل جائے تو یہ ایک اچھی بات ھے- میں اون سے کہا کہ جس کا کام نکلتا ھے وہ آپ کے پاس آکر پھر نہیں ملتا تو وہ کہتے کہ میری نیکی میرےساتھ ھے- اون کے دل میں ھمیشہ جذبہ ھمدردی رھتا تھا - وہ اپنی پارٹی کے ایک سینیر آدمی تھے - نہ صرف کونسلر بلکہ منسٹر کی حیثیت سے بھی انھوں نے تلنگانہ کی اچھی خدمت انجام دی ھے- میں نے جب تلنگانہ کے تعلق سے اون کا مشورہ دریافت کیا تو وہ کہنے لگے اس وقت اھم تلنگانہ لیکر کیا کرینگے - کیا ھم پتھر کھا کر جیئنگے تلنگانہ کے نو ضلع لیکر کیا کرسکتے ھیں کم از کم نظام اسٹیٹ کے زمانہ علاقہ تو ٹھیک رھتا - انھوں نے بعض اختلافات کی بنا' پر منسٹری سے استعفا' دےدیا لیکن استعفا دینے کے باوجود بھی وہ اپنی پارٹی کے لئے قابل فخر بنے رھے- انھوں نے پارٹی کو نہیں چھوڑا - اگر کوئی‌شخص کسی جماعت میں داخل ھونا ھے- تو اور پھر اختلافات کی بنا' پر اوس نکل جاتا ھے تو وہ خوبیوں کا مالک نہیں بن سکتا- جماعتیں بدلنا اور فلور کراس کرنا ٹھیک نہیں آخر دم تک پارٹی کا دم کا ساتھ دینا چاھئے - وہ قابل مسبارکباد ھے ھیں کہ انھوں نے آخر تک پارٹی کا ساتھ دیا - وہ آج ھم میں نہیں ھیں لیکن انھوں نے جس اصول کو اپنایا اوسکو ییش نظر رکھ کر آگے بڑھنا چاھئے - یہ کتنے افسوس کی بات ھے بات ھے کہ رات میں ساڑے گیارہ بجے اون سے ملاقات ھوتی ھوئی لیکن صبح میں معلوم ھوا کہ وہ ھم میں نہیں ھیں - اس سلسلہ میں جو قرارداد تعزیت ایوان میں پیش ھوئی میں اپنی اور اپنی پارٹی کی جانب سے اوسکی تائید کرتا ھوں - جو اساسات ظاھر کئے گئے ھیں اون میں برابر کا شریک ھوں اور اونکے پسماندگن سے ھمدردی کا اظہار کرتا ھوں -

(శ్రీ) వి. బి. రాజు (సిద్దిపేట) :—అధ్యక్షా, గురుమూర్తిగారి మరణం ఈ సభకే కాక ఆంధ్రప్రదేశ్ కే తీరనిలోటు అని భావిస్తాను. వారితో నాకు 25 సంవత్సరముల పరిచయం. 25 సంవత్సరములలో ఎన్నో సాంఘిక, ఆర్థిక, రాజకీయ మార్పుల ఉద్యమములలో కలిసి పనిచేశాము. సికింద్రాబాదు హైద్రాబాదు, కలవడంలోనూ. ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలోను. ఆర్థికంగా నిజాం పాలనక్రింద బాధపడే పేద రయితులను విడిపించడంలోనూ ఏ కార్యక్రమంలో అయినా ధైర్యంగా నిర్భయంగా పనిచేశారు. వారు న్యాయానికి. నీతికి కట్టుబడి ఉండేవారు. సికింద్రాబాదు చిన్న నగరం. అక్కడ రాజకీయాలు నడపడం చాల కష్టం. 20 సంవత్సరములు నాయకత్వానికి ఎదురులేకుండా నడిపారు. ఎంతో ఉద్రేకంతో వచ్చిన మార్పులలో మనిషి నిలబడడం కష్టం. మార్పులకు

తట్టుకుని విశ్వాసంతో పోగొట్టుకోకుండా ఉంచేనే ఆ మనిషి గొప్పతనం నిలబడుతుంది. చాలమంది యువకులకు వృద్ధులకు కూడ ఆయన జీవితం ఒక మార్గదర్శకంగా ఉంటుంది. అటువంటి వ్యక్తిని కోల్పోవడం చాల విచారకరం. నాకు రాత్రి రెండున్నర గంటలకు తెలిసినప్పుడు అప్పటినుంచి ఇప్పటివరకు నేను కోలుకోలేకపోయినాను. ఎన్ని భేధాభిప్రాయాలున్నా వ్యక్తులలో ఉన్న సుగుణాలు ఇంకొక వ్యక్తిపై ప్రభావం వేస్తాయి. వారి కుటుంబానికి సానుభూతి తెలియచేస్తూ వారి ఆత్మకు శాంతి కలుగవలెనని కోరుతూ ముఖ్యమంత్రి గారి తీర్మానం బలపరుస్తూ వారి జీవితంలో ఉన్న మంచివిషయాలు మనవి చేయడం భావ్యమని తలస్తూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) :— అధ్యక్షా, విర్మలా కాళంనుంచి విడుగుపడినవిధంగా ఉదయం వార్తలు వినాలని ట్రాన్సిస్టరు పెట్టగా రెండవవార్తగా ఇది వచ్చింది. ఇదివరకు ఆయన ఆరోగ్యంగా ఉండేవారు. అనారోగ్యంగా ఉన్నట్లు ఎప్పుడూ వినలేదు. హార్ట్ అటాక్ సాధారణమయినా యీ వార్త వినేసరికి ఆశ్చర్యం విచారం కలిగాయి. ఆంధ్రప్రదేశ్ వచ్చిన తరువాత వారితో పరిచయం అయినా చిన్నతనంనుంచి పరిచయం ఉన్న వ్యక్తిగా భావవాశక్తి [illegible] గించిన వ్యక్తి ఆయన. చాల సహృదయతతో చిరునవ్వుతో తన భావాలను వ్యక్తపరిచేవారు. ఆంధ్ర—తెలంగాణ విషయంలో ప్రత్యేక తెలంగాణ పరిస్థితులలోనూ న్యాయం అయినది కాదని గాఢంగా నమ్మినా నా ప్రజలు కారన్నారు నేను వారి అభిప్రాయాలను గౌరవించాలనే ధర్మాన్ని అమలుచేయాలనే భావం గల వ్యక్తి. త్యాగం చేయవలసివస్తే వెనుకాడరాదనే వ్యక్తి. మా డిప్యూటి లీడరుగారు మాట్లాడిన తరువాత మాట్లాడే అవసరం లేనప్పటికి వారి స్నేహభావం రాజకీయంగా ఆ పక్షం యీ పక్షం అనకుండా ఆప్యాయంగా ఉన్నవ్యక్తి. వారి కుటుంబానికి సానుభూతి తెలియచేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎ. మాధవరావు (నెల్లూరు) :— అధ్యక్షా, గురుమూర్తిగారు చిన్న వయస్సులో చనిపోవడం శోచనీయం. దైవనిర్ణయం కాదనలేము. కారణాలు నిమిత్తం. వారు కాం, కూల్ అండ్ కలెక్టెడ్. ఇటీవల వారు నెల్లూరు వచ్చినప్పుడు 45 నిముషాలు మాట్లాడారు. వారేదో ఉద్రేకంతో మాట్లాడుతారనుకున్నాను. కాని 45 నిముషాలు చాల నెమ్మదిగా విదానంగా పాయింట్స్ అన్ని చెప్పారు. ఆ రోజు ఆయనను చూచినతరువాత యీ రోజు వారి విగ్రహం కనిపిస్తోంది. ఇది చాల అరుదయిన విషయం. మనిషి శాంతంగా జీవితం గడపడమంటే చిన్నవిషయంకాదు. వాతావరణానికి ఎదురీదడం అంటె వ్యక్తికి దుర్లభం. అయ్యదేవర కాళేశ్వరరావు ప్రభృతులు విశాలాంధ్రకు పోరాడినప్పుడు వీరుకూడ తిరిగి పోరాడారు. తరువాత విశాలాంధ్రకు ముప్పుకలుగుతుంది అన్నప్పుడు ధయిర్యంగా వాతావరణానికి ఎదురీదడం సులభంకాదు. వారు ఒక నిర్ణయానికి రావడం, దానికి కట్టుబడి ఉండడం చాల ముఖ్యవిషయం. వారు చనిపోయిన సందర్భంలో ముఖ్యమంత్రి

గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ యీ సభ వాయిదా వేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. వి. రాఘవులు (గోపాలపురం) :—యీరోజు చాల దుర్దినం. మన సహచరులుగా ఉండి ప్రజాజీవితంలో బహుముఖంగా పాల్గొన్న వ్యక్తి మరణించడం దుఃఖం కలుగుతుంది. జాతస్య మరణం ధృవం అన్నారు. మనం అందరము పోవలసినవారమే అనేది జ్ఞాపకం చేయడానికే భగవంతుడు ఇలా చేస్తాడు. ఒక ఆంగ్లమహాకవి ఒకటి చెప్పాడు. భగవంతునికి కూడ ఒక ప్రశ. కొంతమందికి వినోదం, కొంతమందికి మోదం, కొంతమందికి క్రోధం ఇవన్నీ మిశ్రితం చేసి జగన్నాటకాన్ని సూత్రధారిగా నడుపుతాడు. ఒక పాత్రను నిర్మించినతరువాత ఆ పాత్రతో పనిలేదు అని మరొక పాత్ర ఇవ్వడానిని గురుమూర్తి గారిని పిలిచారేమో అనుకుంటూను. వారు మన మధ్యనే ఉంటారు. వారు ఏ ఆశయానికయితే వారి జీవితాన్ని అంకితం చేశారో సమగ్రమయిన ఆంధ్రప్రదేశ్ సాధించేవరకూ వారు యీ కృషి చేస్తారని నమ్మకం నాకుంది. వారు చాల సహనశీలురు. ప్రజా జీవితంలో ఆకర్షణీయమైనటువంటి జీవితమే గాకుండా అందరినీ సానుభూతితో చూచి, కష్టసుఖాలు పంచుకొనే తత్వం కలిగినటువంటివారు. అటువంటివారు పోవటం అంటే— తాత్కాలికంగా మన కందరికీకూడ తీరని లోటుగా కనిపిస్తుందేకాని— భగవంతుని దయవలన వారికి ఆత్మశాంతి కలుగాలని వారి కుటుంబానికి మన సభ తరఫున ప్రగాఢమైన సంతాప సానుభూతిని వారికి అందజేస్తూ— తమ దగ్గర శలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :—అధ్యక్షా ! ఈ దినం Deccan Chronicle చూస్తే Photo తో సహా గురుమూర్తిగారు heart attack వల్ల చనిపోయారని వ్రాశారు. నిజంగా చాలా కష్టం వేసింది. మేము అంతా ఒక జాగాలోనే పుట్టిపెరిగిన వాళ్లం. Politics లో enter అయిన తరువాత కూడా Municipal Election హైదరాబాదుకు వచ్చినప్పుడు — మేము అంతా కూడా దానికి పోటీచేశాం. వారు 1951 లో Municipality Mayor అయినారు. నేను అప్పుడు Councillor గా ఉన్నాను. మొట్టమొదటిసారిగా Municipal ఎన్నికలు వచ్చినప్పుడు — మేము అంతాకూడా ఒకేసారి పోటీ చేశాం. ఆయన ఎన్నుకోబడి Municipal Mayor గా అయినప్పుడు—నేను Councillor గా ఉన్నాను. ఏది అయినా subject మీద కొట్లాడేవాళ్ళం, మాట్లాడేవాళ్ళం. కాని బైటకువచ్చిన తర్వాత friends మాదిరిగానే ఉండే వాళ్ళం. గురుమూర్తితో మా సంబంధం—మేము అంతాకూడా ఒక family కి చెందినవాళ్ళంలాగా, ఒక family గా ఉండేవాళ్ళం. ఎన్నికొట్లాడుకొన్నా బైటకు వచ్చిన తర్వాత—ఏమీ కోపం ఉండేదికాదు. ఎప్పుడూ నేను చూడలేదు కూడా. లోపల ఏమిఅయినాగాని, బైటకువచ్చినతర్వాత ఈశ్వరీబాయిఅని మాట్లాడేవారు. Minister అయిన తర్వాత కూడా—తన కారు వదిలిపెట్టి, ఒక Ordinary Person గా, ఒక Worker గానే తమ పని చేశాడు. ఏ రోడ్డులో అయినా

గాని తాను పాన్ తీసుకోవాలంటే—తను స్వయంగాదిగి 'పాన్' తీసుకొనే వాడు. Worker కనబడితే కారు ఆపి వేసి, ఆ Worker తోటి తను Worker గానే భావించి మాట్లాడేవాడు. ఆ మనిషి ఏ Opposition పార్టీ వాళ్లు పోనీ—Phone చేసి గురుమూర్తి నాకు ఈ పని ఉంది. నీవు చేసి పెట్టాలి అంటే—వెంటనే Phone చేసి పని చేసిన తర్వాత ఈశ్వరీబాయిని పని అయి పోయింది అనేవాడు. అటువంటి మనిషి మన మధ్యలో లేదంటే—చాలా విచారకరంగా ఉంది. గురుమూర్తిగారి గుణాలు వివిధంగా అయినా పోగడాలంటే—నాకు ఏ విధంగా చెప్పాలో తెలియటం లేదు. అటువంటి మనిషి మన దగ్గర లేడు. తన చిన్నతనంలో అసెంబ్లీ Member గాకుండా, రాజ్యసభ Member గా ఉన్నారు. కాంగ్రెస్ President గా ఉన్నారు. 1951–57 వరకు ఆ తర్వాత Minister గా అయినాడు. ఏది వచ్చినాగాని, గర్వం అనేది ఆ మనిషిలో లేకుండా ఉంది. అటువంటి మనిషి మన మధ్య లేడు అంటే నిజంగా ఎంత బాధ వస్తోంది అంటే చెప్పడానికి వీలు లేకుండా ఉంది. నేను ఎక్కువగా చెప్పలేకుండాకూడా ఉన్నాను. House లో సభా నాయకుడు పెట్టినటువంటి తీర్మానాన్ని Unanimous గా అంగీకరిస్తూ నా పార్టీ తరపున. నా తరపున కూడా, వారి ఆత్మకు శాంతి కలుగాలని వారి కుటుంబానికి మా సానుభూతిని మీ ద్వారా పంపాలని, ఈ House Adjourn చేయాలని కోరుతున్నాను. రెండవది ఈ ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే—ఈ నాడు as a mark of respect—stages అన్ని close చేయాలి. చలపతిరావు గారు అన్నట్లు as a mark of respect ఈ నాడు మొత్తం ఆంధ్ర ప్రదేశ్ అంతా ఒక దినం Leave కూడా ఇస్తే బాగా ఉంటుంది. Politician కు ఒకటి ఉంటుంది. He is a very shrewd Politician—No doubt. పని అంటూ ఉంటే—మనకు ఎన్ని రోగాలు ఉండనీ అన్ని మరిచి పోతాం. ఏ Diet అయిగాని, 400 మైళ్లు అయినాగాని, ఆ పని చేసుకొని వస్తాం. బహుశా ఇదే ఆతనికి effect అయిందేమో ! దాని వల్ల అతని ప్రాణానికి వచ్చింది అటువంటి చావు చాలా మంచిది. అది ప్రతి ఒకరికి వచ్చినట్లయితే చాలా బాగా ఉంటుంది. తను పని చేస్తూ చేస్తూ as a Politician—10 రోజులు Bed లో పడుకొని, ఎవరిచేత చేయించుకోకుండా—తన కర్తవ్యాన్ని నిర్వహిస్తూ, as a Politician గా చచ్చాడు కాబట్టి ఇది అతనికి ఒక విధమైన గౌరవం. ఈ తెలంగాణా Movement లో కూడా తెలంగాణా కావాలని అనలేదు. అయినప్పటికి నీవు తెలంగాణా కొరకు రాజీనామా చేయాలి అంటె—రాజీనామా చేసి, ఒక example గా చూపించాడు. నేను తెలంగాణా నుంచి elect అయినాను కాబట్టి—ప్రజల కోరిక మీద రాజీనామా కూడా పెట్టాడు. ఈ నాడు పదవి కోసం మనం ప్రాకులాడుతున్నాం. పదవుల కోసం ప్రాణాలు పోతాయి. కాని గురుమూర్తి గారు ఒక example రాజీనామా కూడా పెట్టాడు. అటువంటి వ్యక్తి అని నేను అనుకొంటాను. నిజంగా అటువంటి వ్యక్తి ఒకరు కూడా కనబడరు. మనం అంతా కూడా ఆయన చూపించి నటువంటి నడతలో నడవాలని అంటున్నాను.

శ్రీ జి. సత్యనారాయణ (తణుకు) :—అధ్యక్షా ! ఈ రోజు ఉదయము రేడియో వార్తలలో అత్యంత విషాదకరమైనటువంటి విషయం గురుమూర్తిగారు చనిపోవటం. ప్రస్ఫుటంగా వారిని చూడగానే, కొన్ని విశిష్టమైన గుణాలు ప్రస్ఫుటంగా ప్రకటిస్తూ ఉంటాయి. చాలా నిరాడంబరుడు అయిన మనిషి అని కొట్టవచ్చినట్లు కనబడుతూ వుంటుంది. వారు చాలా సరళ స్వభావులు. ఉదారంగా ప్రవర్తించేవారు. ఏ పని అయినా, ఎవరైనా చెబితే ఎంతో శ్రద్ధ తీసుకొని P. A. తోకూడా చెప్పి, phase చేసి—తక్షణమే పని చేయించేవారు. శాసనసభలో అందరినీ ఆకర్షించేవారు. వారి మాటలు అయితేనేమి, క్రియలో అయితేనేమి చాలా సౌశీల్యంగా ప్రవర్తించేవారు. ఎన్నిపర్యాయాలు మన శాసనసభలో ఉండేటటువంటి తోటి సభ్యులతో కాంటీన్‌లో కాఫీ త్రాగుతూవుండటం నేను ఎన్నో పర్యాయాలు చూశాను. అటువంటి నిరాడంబరుడు అయిన మనిషిని నేను ఎక్కడాకూడా చూడలేదు. ఈ మధ్యనే ఈ ఉద్యమం వచ్చినటువంటి విషయంలో కూడా ప్రజా ఉద్యమాన్ని దృష్టిలోపెట్టుకొని—సమయము వస్తే, త్యాగము చేయాలనే కాంక్షతో, దీక్షతో త్యాగం చేశారు. కాని వారిలో ఉన్నటువంటి మథన, వారిలో ఉన్నటువంటి దీక్ష—ఏదిఅయితే ఉందో—అది ఆంధ్రప్రదేశ్ ఉండాలనే దీక్ష ఏదిఅయితే వుందో—కొట్టవచ్చినట్లు వారియందు కనబడుతుంది. వారియొక్క మథనతో వారు ఎంతో కృషిచేసి ఆంధ్రప్రదేశ కాంగ్రెసు కమిటి ప్రెసిడెంటుగా పనిచేస్తూ ఆయన ఈ మధ్యనే చనిపోయారుఅని అనుకొంటాను. వారిలో ఉన్నటువంటి దీక్ష, వారు గట్టిగా పనిచేయుటమువలననే—వారు చనిపోయారని అనుకొంటాను. నైజాం రాజ్యములో రజాకారు ప్రభుత్వములో ఉన్నప్పుడుకూడా ఎంతో బాగా ప్రజానీకంలో పనిచేసి ప్రజలయొక్క దీక్షని, చూపుని బాగా ఆకర్షించినటువంటి వ్యక్తి. ఆంధ్రప్రదేశ్ అవతరణ సందర్భంలో చాలాబాగా పని చేశారు. చాలా చక్కగా పనిచేసి, ప్రజలలో బాగా తిరిగి నిరాడంబరంగా జీవించి, కార్మికనాయకులు అని ప్రఖ్యాతిచెందిన వ్యక్తి వీరేనని అనుకొంటాను. సమయం వస్తే త్యాగంచేసే మంత్రికూడా యీయనేనని అనుకొంటాను. ఇలాంటివారు మరణించటం—రాజకీయాలలో చాలా వెలితి అని అనుకొంటున్నాను. వారి కుటుంబానికి భగవంతుడు ఆత్మశాంతిని కలుగచేస్తాడని, ఈ శాసనసభను వాయిదా వేయాలని, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ ముగిస్తున్నాను.

శ్రీ జె. చొక్కారావు (కరీంనగరం) :—గురుమూర్తిగారు మనలను శాశ్వతంగా విడిచివెళ్లటంతో, మన రాష్ట్రానికే కాదు—దేశానికే ఘోర ప్రమాదం జరిగింది. ఇది అందరికికూడా తీరనిలోటు అని మనవిచేస్తున్నాను. ఆయన చిన్న వయస్సులోనే రాజకీయాలలో, ప్రజా సేవారంగములో ప్రవేశించి, ఒక చిన్న కార్యకర్తగా సికింద్రాబాదు City కాంగ్రెస్ అధ్యక్షులుగా, Mayor గా హైదరాబాదు రాష్ట్రంలో ప్రధాన కార్యకర్తగా, సంజీవరెడ్డిగారి మంత్రివర్గంలో, బ్రహ్మానందరెడ్డిగారి మంత్రివర్గంలో మంత్రిగా వుంటూ, మొన్న మొన్ననే రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఎన్నిక అయినారు. పదవులలోకి ఎంతో మంది వస్తున్నారు. కాని గురుమూర్తిగారు ఒక కార్యకర్తగా అన్నివిధాల

ప్రజలతో సన్నిహితంగా వుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూవుండేవాడు. పెద్ద పదవి వచ్చినా అదేరకంగా ప్రజలకు అందుబాటులో వుంటూవచ్చారు వారి జీవితం అంతా ప్రజాసేవ, అభ్యుదయ భావాలతో దీనజనసేవ, వారి ముఖ్య అంశాలుగా పెట్టుకొని, వారి రాజకీయజీవితం అంతా గడిపారు. మంత్రిగాకూడా తెలంగాణా ప్రజలయొక్క విశ్వాసాన్ని చూరగొనికూడా మంత్రిపదవికికూడా రాజీనామా యిచ్చారు. వారి హృదయం ఈ ఆందోళన వచ్చినప్పటినుంచి ప్రజలకు అందుబాటులో వుండే నాయకుడుగనుక హృదయవేదనతో ఎంత బాధ పడ్డారో తెలియదు. మొన్న రాష్ట్ర కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు అయినతరువాత చాలా అభ్యుదయం రాగలదని, నూతన తేజస్సు వస్తుందని ఆశించాం. మొన్నన అయిదు, ఆరు రోజులక్రిందట నాదగ్గరకు వచ్చి రెండు గంటలు కూర్చుని ఈ తెలంగాణా సమస్య ఎట్లా పరిష్కారం కావాలని ఎంతో బాధతో మాట్లాడం జరిగింది. నిన్న మొన్న మిత్రులు వెంగళరావుగారితో ఈ రోజు కొంతమంది మిత్రులతో మాట్లాడుదాం అనికూడా అన్నారు. కానీ తెల్లవారేసరికి మనలను విడిచిపోవడం అంతా ఘోరంగా జరిగింది. మొన్న వారు మాట్లాడినటువంటి మాటలు ఈ వార్త విన్నప్పటినుంచి నా హృదయంలో ఎంతో బాధ కలుగుతోంది. ఈ పదవి చేపట్టకున్నా యింకా, మూడు నాలుగు సం॥ రాలు కొంతకాలం బ్రతికి వుండేవారేమో. కాని ఈ బాధ్యతను చేపట్టినతర్వాత ఈ సమస్య ఎట్లా పరిష్కారం చెయ్యాలా అనే ఆవేదన యింత ఘోర పరిణామాలకు దారితీసింది. ఈ వార్త విన్నప్పటినుంచి బాధపడుతున్నాను. మిత్రులు పి. వి. రాజుగారు ఈ రోజు ఉదయం నాదగ్గరకు వచ్చినతరువాత కలిసి వెళ్ళినపుడు—యిద్దరం నైజాం పోరాటకాలంనుంచి ఆయన చేసినటువంటి సేవలను మాకు యాదకు వచ్చినప్పుడు యిద్దరం దుఃఖంలో మునిగిపోయాము. రాజుగారిని ఎంతోమంది మిత్రులు చనిపోయినప్పుడు చూశాను, కంటినీరు వచ్చేదికాదు. కానీ ఈ రోజున ఆయన కంటినీరు చూశాను. గురుమూర్తిగారి మరణ సందర్భంతో మన రాష్ట్రానికే ఎంతో లోటు అని మనవిచేస్తున్నాను. వారియొక్క ప్రాణాలు ఏ ఆశయంకొరకు పనిచేస్తూ విడిచారో అందుకొరకు మనం వారిఆత్మ శాంతికావాలంటే ఆ భావాలు దృష్టిలో పెట్టుకొనవలసిన అవసరం వుంది. సభానాయకులు పెట్టిన తీర్మానంతో ఏకీభవిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరుగాక అని దేవుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి నా సానుభూతి తెలుపుతూ నేను శలవు తీసుకుంటున్నాను.

Sri S. Jaipal Reddy (Kalvakurthi):—Mr. Speaker, Sir, I rise to pay my tribute in memory of the departed soul and I have no words to describe the loss sustained by me. The loss itself is intensely personal. Only three weeks back, the late Mr. Gurumoorthy was kind enough to appoint me as his Secretary. I was very glad to accept the post, not because I liked the job of General Secretary, but because I thought it was a privilege to work under his inspiring stewardship. A very warm-blooded and a kind-hearted man has been snatched away from our midst by the cruel and cold hands of death. In his sudden and premature demise, Congress in the State has lost a great captain, our State an indomitable crusader of its integrity and our country a flaming patriot. Mr. Gurumurthy has served our State in different capacities. Friends before me have described the

many deeds that he has to his credit in the past. I always felt about him that he had the makings of a man of destiny. Had he lived longer, he would have risen to greater heights. In this connection, I am reminded of the lines of Christopher Marlow: "Cut is the branch that would have grown full straight; Burned's Apollo's laurel bough." The most striking thing about him was that he was a man of passionate convictions. It was the great Italian poet Dante who said: "The hottest places in hell are reserved for those who in time of great moral crisis maintain their neutrality." But here was a man who in time of moral crisis always took an upright and steadfast stand. When our State which has been under a cloud for the last 1 year and more and has been gripped by great moral crisis and what I might call move towards disintegration, Mr. Gurumoorthy held aloft the torch of integration. Another thing about him was that he was an integrated personality. In him we found an intellectual, an organiser and a man of abundant commonsense. He had uncommon commonsense in an uncommon measure. A man rises to the pinnacle in politics not because of any single outstanding quality, but because of an outstanding combination of many-sided qualities. In Mr. Gurumoorthy, we found an outstanding combination of many good qualities which would have stood him in good stead in whatever position he would have got into.

With these few words, I associate myself with the resolution moved by the hon. Chief Minister.

శ్రీ కె. యస్. నారాయణ: —అధ్యక్షా, శ్రీ గురుమూర్తి గారు పోవడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే కాకుండా ముఖ్యంగా సికిందరాబాదుకు తీరనినష్టం కలుగజేసిందని మనవి చేస్తున్నాను. గురుమూర్తి గారు, నేనూ సుమారు 25, 30 సంవత్సరాలనుంచి అన్యోన్యంగా కలిసి మెలిసి, అన్నదమ్ములలాగా పనిచేసిన వారం. ఆయన చాలా సౌమ్యుడు. మంచివాడు. మంచివాడున్న మాట తప్ప మరొక మాట అనడానికి లేదు. సికిందరాబాదుకు ఆయన కుటుంబపెద్దని లాంటివారు. ఆయనదగ్గరకు వెళ్ళనివారు సికిందరాబాదులో చాలా తక్కువ. వారు మంచి సంపన్న కుటుంబంనుండి వచ్చినవారు. అయినా ఆయన ప్రజాసేవకే జీవితం అంకితంచేశారు. ఆయన ఏపనితలపెట్టినా పూర్తి చేయకుండా విడిచే స్వభావం గలవారు కాదు. సికిందరాబాదు పట్టణానికి గత 25 సంవత్సరాలుగా బలమైన నాయకత్వాన్ని యిచ్చి, ఏ ఒడుదుడుకులూ లేకుండా పట్టణాన్ని నడిపిన వారు శ్రీ గురుమూర్తి గారు. ఆయన ఆదర్శ పురుషుడు. కాంగ్రెస్ సేవాదళ్ convener గా, జిల్లా కాంగ్రెసు General Secretary గా, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులుగా, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులుగా పనిచేశారు. 1949 లో అనుకుంటాను శెక్రటరీగా కూడా పనిచేశారు. ఇప్పుడు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. కాంగ్రెసు లేనప్పుడు ప్రజాసేవాసంఘం అనే సంస్థ వుండేది. అందులో ముఖ్యకార్యకర్తగా కూడా గురుమూర్తి గారు వున్నారు. అంతకుముందు ఆర్యసమాజ్ లో కూడా పనిచేశారు. తరువాత మునిసిపల్ కార్పొరేషనులో కూడా కౌన్సిలరుగా నామినేట్ అయి, తరువాత ఎలక్షన్లలో కౌన్సిలరు అయినారు. వారు మునిసిపల్ కార్పొరేషను నాయకులుగా వున్న అయిదు సంవత్సరాలలోనూ మా సికిందరాబాదులో జరిగిన

అభివృద్ధి గత 50 సంవత్సరాలలోనూ జరగలేదంటే అతిశయోక్తి కాదు. ఆవిధంగా పట్టణ అభివృద్ధికి ఎంతో సమర్థతో, శక్తితో పాటుపడినారు. సికింద్రాబాదు ప్రజలనూ, నాయకులనూ అందరినీ కలుపుకొని, ఒకతాటిమీద నడుపుకువచ్చినారు. పైకి మహానాయకుడుగా కనపడరు, కాని లోపల చాలా ఆదర్శవంతమైనవ్యక్తి ఆయనలో వున్నాడు. ఆయన మనస్సులో ఎంత బాధ పడుతున్నా పైకి కనిపించనివ్వరు. తెలుగుప్రజలంతా ఒకటిగావుండాలని కోరినట్టి వ్యక్తులలో గురుమూర్తి గారు ఒకరు. దాంట్లో సందేహముకూడా లేదు. గత ఒక సంవత్సరంగా ఆయన మనస్సులో ఎంతబాధ పడినారో చెప్పజాలము. అది మనందరికీ కూడా తెలుసు. ఎన్ని కష్టాలు వచ్చినా, ఎన్ని ఒత్తిడులువచ్చినా తాను నమ్మిన సిద్ధాంతానికి పూర్తిగా కట్టుబడి వుండేవ్యక్తి ఆయన. ప్రజల క్షేమముకొరకు, విశ్రాంతిఅనేది లేకుండా పనిచేసిన గొప్పవారు గురుమూర్తి గారు, చివరిసమయమువరకూ ప్రజలతో లంకెవేసుకునేవున్నారు. ఆయనమరణానికి కారణంకూడా అదేనని చెప్పవలసివుంటుంది. ఏదోశగాదా జరిగిందని, ఎవరినో పోలీసుస్టేషనుకు తీసుకుపోయినారని, సహాయము చేయవలసిందని ఒక టెలిఫోను రాత్రి 11 గంటలకు ఎవరోచేసినారు. సహాయం కోరడమే తడవుగా సహాయంచేసినారు. ఏవ్యక్తి అయినా, ఏ సహాయంలో అయినా ఆయన యింటికి వెళ్ళి సహాయం అర్థించే అధికారం సికిందరాబాదు ప్రజలకు ఆయన యిచ్చినాడు. దానివల్ల కొంత ఇబ్బందికీ, అనారోగ్యానికీ గురిఅయినాడు. లేకుంటే యింత తొందరగా మరణానికి గురిఅయ్యేవాడు కాదు. మంత్రిగా వున్నప్పుడు ఆయన యింటి దగ్గర Que ఉండేది. మంత్రిగా వున్నప్పుడుగాని, కాంగ్రెస్ అధ్యక్షుడుగా వున్నప్పుడుగాని యింటిదగ్గర వున్నప్పుడు ఒకేను. లుంగీమీద ఎప్పుడూ యింట్లో వుండేది. ఎప్పుడు చూసినా ఆయన ఇంటిదగ్గర visitors వుండేవి. ఆయన యింటిదగ్గరకు వెళ్ళిన ప్రతివారికి ఏదోవిధంగా సహాయం చేసే గొప్పగుణం ఆయనలో వున్నవి. ఈ చేతితోచేసే సహాయం ఆచేతికి తెలియదు. అందుచేతనే అన్ని తరగతుల ప్రజలలో, అన్ని మతాల ప్రజలను ఆయన ఆకర్షించ గలిగినారు. ఆయన వర్తక కమ్యూనిటికి చెందినవారే అయినా, ఎప్పుడూ సామాన్య ప్రజల కోసమే పనిచేసినాడ గానీ బంధువులకొరకు, స్వార్థంకొరకు పనిచేసి ఎరుగడు అనే మాట మీకందరకూ తెలుసు. అటువంటి మహానాయకుణ్ణి పోగొట్టుకున్నందుకు సికిందరాబాదు ప్రజలు ఎంతగానో బాధపడుతున్నారు. వారు పోయిన లోటు ఎన్నటికీ తీరేది కాదు. వారు పోయినారంటే నమ్మలేకున్నాను. ఎంతోమంది ప్రజలను బాధలో ముంచి శ్రీ గురుమూర్తిగారు పోయినారంటే మనస్సుకు ఎంతో బాధగా వుంది. 1956లో సమైక్య రాష్ట్రం కొరకు తీవ్రంగా పోరాడినవారిలో గురుమూర్తిగారు కూడా ఒకరు. అప్పుడు శ్రీ వి. బి. రాజుగారి యింటిలో సమావేశమై అన్ని విషయాలూ చర్చించుకునే వారం. తెలంగాణా ప్రజల అభివృద్ధికొరకు, భవిష్యత్తు కొరకు ఆంధ్రులతో ఐక్యంగా వుంటేనే మంచిది అనేభావం ఆయనలో దృఢంగా నాటుకుని వుంది. ఈ రోజుకుకూడా ఎన్ని ఒత్తిడిలు వచ్చినా ఆ భావం ఆయన మార్చుకోలేదు. గోడలమీద ఎన్నివ్రాతలు వ్రాసినారు, ఎన్నోతిట్లు తిట్టినారు. అనా ఆయన

తనభావం మాత్రం మార్చుకోలేదు. ఆ రోజు ఏ విశ్వాసంతో అయితే పనిచేసినాడో, ఈ రోజుకుకూడా అదే విశ్వాసంతో పనిచేసినారు. సికింద్రాబాదులో తెలంగాణా ఉద్యమం అతి తీవ్రంగా వున్నప్పుడు . ఆయన తన Convention ను మార్చుకోలేదు. అవసరమైతే మంత్రిపదవికి రాజీనామా అయినా యిచ్చి ప్రజలలో పనిచేస్తాను అని చెప్పి మంత్రి పదవికి రాజీనామా యిచ్చిన వ్యక్తి గురుమూర్తిగారు. ఆయన కోపంతో మాట్లాడగా ఎప్పుడునేను చూడలేదు. ఆయనతో చాలాకాలం కలసి పనిచేసినా కోపంతో ఒక్కమాట మాట్లాడగా నేను చూడలేదు. అటువంటి వ్యక్తి ఈరోజు పోవడం మా అందరి దురదృష్టం. ముఖ్యంగా సికింద్రాబాదు ప్రజల దురదృష్టం. వారి ఆత్మకు భగవంతుడు శాంతిని కలుగజేయాలని, కోరుతూ వారికుటుంబానికి సానుభూతి తెలుపుకుంటున్నాను.

శ్రీ బి. నరసింహారెడ్డి: —అధ్యక్షా, శ్రీగురుమూర్తిగారి మరణవార్త విని విభ్రాంతిచెందినాను. వారితో నాకు పూర్వపరిచయం ఏమీలేదు. అయినా ఈమధ్య వారిప్రకటనలూ, ఉపన్యాసాలూ ఆసక్తితో చూస్తున్నవాళ్ళలో నేను ఒకడిని. ముఖ్యంగా వారు ఈమధ్య మా నల్గొండ జిల్లాలో పర్యటించినప్పుడు చేసిన ఉపన్యాసాలు అందరినీ బాగా ఆకర్షించినవి. లెనిన్ మహాశయుడు తెలిపినటువంటి విప్లవాలు అవసరం, అటువంటిమార్పు రావడం చాలాఅవసరం అని ఆయనచెప్పినట్లు పేపర్లోచూశాం, నలుగురుచెప్పగావిన్నాం. నల్గొండ జిల్లాప్రజలు ఆయన ప్రకటనలను ఆసక్తిగా గమనించారు. ముఖ్యంగా ఈనాడు దేశంలో రాజకీయాలపై, సిద్ధాంతాలపై అనేక రకాలైన మార్పులు వస్తున్న ఈసందర్భంలో ఆప్రకటనలకు కొంత ప్రత్యేక ప్రాముఖ్యతకూడావుంది. అందులోనూ గురుమూర్తి గారి వ్యక్తిగత స్వభావాన్నిబట్టి, ఆయన చాలా మంచివాడు. ప్రజా సేవకుడు అని అర్థం అవుతుంది. కాంగ్రెసుపార్టీ ప్రభుత్వం యొక్క policy పై మాఅభిప్రాయాలూ, ప్రజల అభిప్రాయమూ ఎలావున్నా. ఆయనయొక్క ప్రకటనలు ప్రజలలో ఆసక్తిని కలిగించి, భవిష్యత్తులో వారి ప్రకటనలు ఏవిధంగా రూపుదిద్దుకుంటాయి అనేదానికొరకు ప్రజలు ఎదురు చూస్తున్న ఈసమయంలో వారు మరణించడం చాలానష్టానికి దారితీసింది అని ప్రజలు బాధపడుతున్నారు. ముఖ్యంగా ఆయన సమైక్యతాదీక్షకూడా చాలా అభినందనీయం, అభిలషనీయం. అది కేవలం సమైక్యతా దృష్టితోనే కాదు ఒక రాజకీయనీతిని, ఒక రాజకీయ నిజాయితీనికూడా వెల్లడిస్తున్నది. ఆయన వున్న ప్రాంతంలో ఆయన సమైక్యతా అభిప్రాయానికి వ్యతిరేకంగావున్న పరిస్థితులలో ఆయనవున్నపార్టీలో అయన అభిప్రాయానికి వ్యతిరేకంగావున్న పరిస్థితులలో ఆయన తనదీక్షకు కట్టుబడినవ్యక్తి. ఆయన చాలా పెద్దసేవ చేశాడు అధ్యక్షా. ఆయనకు యిక్కడ శాలీనతో మంత్రిగావున్నప్పుడు

చూశాను, మంత్రిగా లేనప్పుడు చూశాను. ఆయన నిరాడంబర లక్షణం చాలా ఆశాజనకంగా కనపడుతుంది. ఆయన మంత్రిగా వున్నప్పుడు బహుశా పరిశ్రమలమంత్రిగా వున్నప్పుడు అనుకుంటాను క్యాంటీనుకువచ్చి, సామాన్యులతో కూడా కూర్చుని ప్రతిపక్షసభ్యులతో కూడా సమస్యలను చాలా లోతుగా ఆలోచేస్తూ, అట్లా జనంలో లీనంఅయిపోయినటువంటి ఆయన చాలా అభినంద నీయులు. నమస్కారమునకు ప్రతినమస్కారముకూడా పెట్టని మంత్రులను చూశాను. కాని ఆయననుంచి అలాంటివారు నేర్చుకోవలసింది ఎంతైనా వుంటుంది. అందువల్ల ఆయిన మరణానికి బాధపడుతూ, ఆయనకుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ, మా పార్టీ తరపున కూడా ఆయనకు సానుభూతిని తెలియచేస్తూ ఆయనకు నా జోహార్లు అర్పిస్తున్నాను.

श्री बदरी विशाल पित्ती :—अध्यक्ष महोदय। स्वर्गीय गुरूमूर्ति साहब और मैं राजनीति में करीब करीब एक साथ आए। निजाम प्रभुत्व के समय जो आंदोलन चला उस समय से हमारा निकट संबन्ध रहा लेकिन जब निजाम का राज खत्म हो गया तो हमारी राजनीतिक धाराऐं अलग अलग हो गई। आज जब मैं अखबार में यह समाचार पढ़ा कि उनका हृदय गति रूक जाने से देहान्त हो गया तो मुझे विश्वास नही हुआ कि वह इतना जल्द हमारे बीच से उठ जाऐंगे। उनके व्यक्तित्व में मिलनसारी थी। उन में जो मिलन-सारी थी वह किसी को नहीं मिल सकी। एक छोटे से छोटा आदमी उन के पास पहुंच सकता था। यह उनकी एक बडी विशेषता थी जो आजकल के लोगों के लिए अनुकरणीय हैं जब उन्होंने मंत्रीपद छोडा था तो मैंने उन से पूछा कि आपने मंत्री पद क्यों छोडा तो उन्हों ने कहा कि मैं थक कर बैठ जाने वाला आदमी नहीं हूं। वे एक योग्य मंत्री थे। जो भी उन के पास जाता था उसको संतोष मिलता था। वह अपने सिद्धांतों पर अटल रहने थे। मैं अपनी और से और सोशलिस्ट पारटी की ओर से उनको श्रद्धानजली अर्पित करता हूं।

శ్రీ కె. రామనాథం (ముదినేపల్లి): —అధ్యక్షా, నిన్నటివరకూ మన మధ్యనే నవ్వుతూ సంతోషంగా తిరుగుతున్నటువంటి గురుమూర్తిగారు మనమధ్య వుండరనేవిషయం తెలుసుకున్నప్పుడు చాలా దుఃఖమువస్తుంది. గురుమూర్తి చాలా నిరాడంబరుడు. తననమ్మినవిషయాన్ని ఆచరించి తీరేటటువంటివ్యక్తి. ఎంతపదవిని అయినాసరే తృణంగాభావిస్తూ సిద్ధాంతానికి కట్టుబడి త్యాగం చేయగలిగినటువంటి మహాతపస్వి. ఆయన నమ్మినవిషయాన్ని మొదటినుంచి చివరివరకూ యిప్పటివరకూకూడా ఎంతో దృఢదీక్షతో సాహసంతో పనిచేసి నటువంటివ్యక్తి. వారితో మాట్లాడడమే చాలా సంతోషంగావుండేది. వారు ఎవరితో మాట్లాడినా ప్రతివారిని ఆకర్షించేవారు. గురుమూర్తిగారు

తీరనిలోటు మనకే కాకుండా, రాష్ట్రానికి, మనదేశానికి కూడా వున్నదని చెప్పవలసిన అవసరం వున్నది. ఆయన నమ్మినటువంటి సిద్ధాంతం యీ వేళ దేశంలోని ఒక రకమైనటువంటి ఈ గల్లోలంలో, ఆయనకట్టుబడిచేస్తున్నటువంటి పని దేశానికి అంతటికీ, అందరమూ కావలసినటువంటి సమయంలో ఆయన మన మధ్యలో లేకపోవడం దేశానికే తీరనిలోటు అని చెపుతూ ఈ సమయంలో వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతికలగాలని కోరుతూ సభానాయకులు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను.

రవాణాశాఖమంత్రి (డాక్టర్ యమ్ యస్. ...నర్సయ్య) :—మిత్రులు శ్రీ బి.వి. గురుమూర్తిగారు అకాలంగా ఆకస్మాత్తుగా యీవాడు చనిపోవడం మనందరికీకూడా ఎంతో దుఃఖకరమైన విషయం. వారి విషయం చెప్పాలంటే చాలావుంది. చిన్నతనమునుంచి కూడా, బాల్యంనుంచికూడా మేము యిద్దరం యించుమించు ఒక ప్రదేశంలో వున్నటువంటివారం, స్నేహితులం, అన్ని రంగాలలోకూడా మేముయిద్దరం కూడాకలసి పనిచేసినటువంటి అవకాశాలు ఎన్నో వచ్చినాయి. వారు ఒక పెద్ద, మంచి వైశ్యకుటుంబానికి చెందినటువంటి వ్యక్తి. ఎంత పెద్దకుటుంబమో వారియొక్క గుణంకూడా అంత పెద్దగా వుండేది. వారు అన్ని పదవులనుకూడా ఎంతో సామర్థ్యంతో నిర్వహించినారు. ప్రభుత్వ పరిపాలనలో అయితేనేమి,మరి రాజకీయ పదవులలో అయితేనేమి చిన్న హోదాలనుంచి పై స్థాయివరకూ కూడా వారు మంచి ధైర్యంతో, సాహసంతో, నిజాయితీతో అన్ని పదవులు నిర్వహించినారు వారు. యింకా వారి విషయంలో చాలామంది చెప్పినారు. కాని నేను ఒకటి రెండు విషయాలు చెబుతాను. వారిలో వున్నటువంటి మంచితనం, చిన్నవారిలో యే విధంగా కలసిమెలసి పని చేసినారు అనేటటువంటి ఘట్టాలు ఒకటి రెండు చెవుతాను. ప్రతిదినం కలుసుకునేవారం మేము. నేను హల్వాయిలో వున్నా నా వ్యవహారం అంతా సికింద్రాబాదులో వుండేది మొదటినుంచికూడా. వారు మంత్రి అయినతరువాత నేను కూడా మంత్రి అయి వారితోకలసి పనిచేసేటటువంటి అదృష్టం కల్గింది. అప్పుడప్పుడు నేను సాయంకాలం సికింద్రాబాదు వచ్చినప్పుడు, వారువున్నటువంటి యింటిప్రక్కనే పోతుంటే రాత్రి 9,10 గంటలు అయినతరువాత, భోజనంచేసిన తరువాత ఒక లుంగీ కట్టుకుని, ఒంటరిగా ఆ బజారులో వున్నటువంటి పాను షాపుకు పోయి పానుబీడ కొనుక్కుని, సిగరెట్టు కాల్చుకుని వచ్చేవాడు. ఏమయ్యా గురుమూర్తి నీవు యింత రాత్రి ఒంటరిగా లుంగీ కట్టుకుని ఎందుకు పోతున్నావయ్యా అని అంటే మనకు మంత్రిపదవులు శాశ్వతమా, నేను చిన్నతనం నుంచి యిక్కడనే వుండేవాడిని, యిక్కడనే పాను కట్టించుకునేవాడని ఎట్లా మరవాలి యిప్పుడు, యిక్కడ వున్నటువంటివారంతా నా సహచరులు, కార్యకర్తలు అని చెప్పారు. యింకో విషయంకూడా చెబుతున్నాను. ఈ ఉదయమే వారియింటికి వెళ్ళినాను అధ్యక్షా. వారి కులానికి చెందినవారు, వారి జాతికి చెందినవారు యింకా చుట్టుప్రక్కల వున్నవారు అంతా వచ్చినారు, నాకు వారి అందరితో పరిచయం వున్నది గనుక వారితో మాట్లాడుతూ అక్కడ కూర్చుని వున్నవారి కులానికి చెందిన ఒక పెద్ద మనిషిలో ఏమండి మీకులంలో ఒక నక్షత్రం రాలిపోయింది అని అన్నాను నేను.

వారు చెప్పినటువంటి పదాలే చెప్పుతున్నాను— మాకు ఉన్నటువంటి ఒక నక్షత్రము రాలిపోయింది— అని వారు చెప్పడం జరిగింది. దాన్నిబట్టి, వారికి వారి కులములో ఎంత గౌరవము, మర్యాద ఉండేది బోధపడుతున్నది. వారు కేవలము రాజకీయాలలోనే కాకుండా, పరిపాలనలోనే కాకుండా, సంఘ సేవలో కూడా చాలా కృషి చేశారు. ముఖ్యంగా వారు ఆర్యసమాజ్‌కు చెంది ఉండిన వారు. ఆర్యసమాజ్‌లో కూడా సంఘ సేవ ఎంతో చేశారు. కనుక అటువంటి వ్యక్తి పోవడము చాలా లోటు. ముఖ్యంగా కె. ఎస్. నారాయణకు వారితో ఎంత సంబంధము వున్నదో నాకు కూడా వారితో అంతే సంబంధము వున్నది. కనుక ఈనాడు వారి మరణము గురించి చాలా విచారిస్తున్నాను. ఈ సందర్భములో ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన తీర్మానముతో అంగీకరిస్తూ వారి ఆత్మకు శాంతి కలుగుగాకయని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి సంతాపాన్ని తెలుపుతున్నాను.

శ్రీ ఎ. రామస్వామి (వికారాబాదు):— అధ్యక్షా! గురుమూర్తిగారి కుటుంబముతో నాకు ఎక్కువ సంబంధము వున్నది. వారి తండ్రి హరిజన సమస్య విషయంలో 'చండాల విలాపము' అనేది బ్రాహ్మణోత్తములు వ్రాసినప్పుడు, దానికి బదులు వ్రాసేందుకు మరీ బ్రాహ్మణులు తోడ్పడితే గురుమూర్తి తండ్రి బాలిరెడ్డి కంపెనీ అప్పుడు 1937 సంవత్సరములో ఆ పత్రికలు తీసుకువచ్చి ఇచ్చినప్పుడు— అప్పుడు గురుమూర్తి ఇంకా చిన్నవాడు, విద్యార్థి— ఆ పత్రికలు ప్రింట్ చేసిన ఆ బిల్లు నా పేరట వ్రాసి ఆయన తండ్రి తామే పే చేశారు. నేను ఎక్కువ విషయాలు చెప్పే అవకాశము లేదు. వారి మామగారికి నాకు ఎక్కువ సంబంధ బాంధవ్యాలు వున్నాయి. సికింద్రాబాదులో మొట్టమొదట నాకు తోడ్పడినటువంటివాళ్లు వీరి ఫామిలీనే. ఆ కాలములో గురుమూర్తి చిన్నవాడు. నాకు పెద్ద వ్యసనము ఏమిటంటె, ఇంత చిన్నతనములో అకస్మాత్తుగా వారికి మరణము కలగడం ఇదేమిటా విచిత్రము అని అనిపిస్తుంది. నూరు, 125 ఏళ్ళు బ్రతకవలసినటువంటి మన యువకులు ఈ విధంగా చిన్నతనములో చనిపోవడం చాలా విచిత్రంగా కనిపిస్తుంది. నిన్న వారితో ముచ్చటించాము అసెంబ్లీలోనే, కాని ఈనాడు వారు కనుపించకపోయినారు. ఏమి మాట్లాడవలెనో నాకే తెలియదు. ఇంత చిన్నతనములోనే ఈ విధంగా హార్ట్ ఫెయిల్యూర్‌తో చనిపోవడం అంటె వారి తండ్రి సంస్కారాలతో పాటు, కుమారుని సంస్కారాలకు కూడా నేను హాజరుకావలసివస్తున్నది. వారి ఆత్మశాంతి కొరకు నేను పరమేశ్వరుని ప్రార్థిస్తూ ముఖ్యమంత్రిగారు పెట్టిన ఈ తీర్మానాన్ని హృదయపూర్వకముగా బలపరుస్తూ విరమిస్తున్నాను.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ (భోనగిరి):— అధ్యక్షా! గురుమూర్తితో సుమారు 20 సంవత్సరాల కంటె ఎక్కువ కాలము నుంచి సన్నిహిత పరిచయము నాకు కలదు. రాజకీయ క్షేత్రములో వారితో మొదట పరిచయము కలిగింది. వారు ముందు నైజాము ప్రభుత్వములో పోరాటము సాగించి కార్యక్రమాలలో పాల్గొన్నారు. దాని తరువాత వారు, నేను, స్వామి రామానందతీర్థ వారి నాయకత్వములో కాంగ్రెస్ ప్లాట్‌ఫారం నుంచి ప్రజాసేవ చేశాము.

గురుమూర్తి అభ్యుదయ భావాలుగలవారు. ఆచరణలో అనేక అభ్యుదయ కార్యాలకు తోడ్పడినారు. తెలంగాణా అభివృద్ధి కొరకు వారి సేవలు మరువ రానటువంటివి. వారు కాంగ్రెస్ సంస్థకు చాలా బలము చేకూర్చినవారు. ప్రత్యేక తెలంగాణా సమస్య ఉద్భవించిన తరువాత వారు మనుష్యులను జైలులో పెట్టిన ప్రభుత్వానికి తోడ్పడుతున్న కాలంలో వారికి తెలియకుండా జైలులో పెట్టడము అనేది తెలిసిన తరువాత వారు ప్రభుత్వములో వుండడము అధర్మమని ప్రభుత్వానికి రాజీనామా ఇచ్చారు. తరువాత జరిగిన ఘట్టాలు గురించి బ్రదర్ విశాల్ పిట్టీగారు చెప్పారు. వారికి వున్న భావాలపైన వారు గట్టిగా నడుచు కొనేటటువంటి అలవాటుగలవారు. స్నేహ భావము, సహనశీలము వారికి సహజముగా వున్న గుణాలు. వారి అకాలమరణము యావత్తు దేశానికి, ఆంధ్రప్రదేశ్‌కు మరి అధికంగా తెలంగాణాకు చాలా నష్టదాయకమని నేను భావిస్తున్నాను. వారికి, మాకు ఇటీవల భేదాభిప్రాయాలు ఉన్నప్పటికి వారి సేవలు ఎల్లప్పటికి జ్ఞాపకం వుండేటటువంటి సేవలు. వారి జీవితము ఆదర్శమైన జీవితము. తప్పక వారితో ప్రేరణ ఎప్పటికి ప్రజలు తీసుకొంటూ వుండగలరని నా విశ్వాసము. నేను తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ పక్షము నుంచి వారి మరణము గురించి సంతాపము తెలియజేస్తున్నాను.

శ్రీ జి. పి. చంద్రశేఖరరెడ్డి (పీలేరు):—అధ్యక్షా! నిన్ననే అసెంబ్లీ హాలులో గురుమూర్తిగారిని చూడడం తటస్థించింది. వారు ఇక్కడ నుంచి ముఖ్య మంత్రిగారి వైపు వెళ్లుతూఉండగా ఎందుకో తెలియని ఒక ఆనందము కలిగింది. తరువాత వారియొక్క నిష్కామకర్మ విషయము గురించి కొంతసేపు ఆలోచన చేశాను. ఈరోజు హఠాత్తుగా ఈ విషయం రేడియో ద్వారా విన్న తరువాత కొంత సంతాపము మాత్రము కలిగింది. మనము కూడా మానవమాత్రులమే, సంతాపము కలగడం సహజము. కాని అసలు ఈ జీవిత రహస్యం ఏమిటి? ఇది ఎందుకు జరుగుతూ ఉంది, ఎక్కడనుంచి మనము వస్తున్నాము, ఎక్కడికి మనము పోతున్నాము అనే విషయము గురించి కూడా మనము ఆలోచన చేసుకోవలసి యుంటుంది. బహుశా ఇదివరకు పెద్దలెందరో ఈ విషయాన్ని దీర్ఘంగా ఆలోచన చేసి వారియొక్క జీవితములో కలిగినటువంటి అనుభవాలను, యోగి వేమన వంటి పెద్దలందరూ మనముందు పెట్టారు. కనుక ఈనాటికైనాగాని మనము ఆ రహస్యాన్ని అర్థంచేసుకొని ఈ కొద్ది జీవితములో, ఈ సంసారములో ఈ ప్రపంచములో ఎట్లా మనము మసలుకోవలెను అనేది నేర్చుకోవాలి అనేది గురుమూర్తిగారు మనకు కొంత బోధించారు, మనకు ఒక మార్గం చూపించారు అని అనుకోవాలి. ఎందుకంటె, దాదాపు మూడు సంవత్సరాల కంటె ఎక్కువ పరిచయము వారితో నాకులేదు. ఇదివరకు మన శాసన సభలో చాలామంది పెద్దలందరూ, ముఖ్యమంత్రిగారు, ఇంకా ఇతర పార్టీ పెద్దలు అందరూ వారి యొక్క గుణగణాలను పొగిడినారు. వాస్తవంగా మొట్టమొదట వారితో పరిచయము అయినప్పుడు ఒక చిన్న విషయములో వారితో కలిసి సంప్రదించి నప్పుడు వారియొక్క మనస్తత్వము కొద్దిసేపటిలోనే అర్థం చేసుకోగలిగాము.

వాస్తవముగా అటువంటి మనస్తత్వము గలవారు మన రాజకీయ రంగములో ఎక్కువ మంది వుండేటట్లయితే ఈనాడు ఈ శోభ, ఈ పరిస్థితి ఉండదని నేను భావిస్తున్నాను ఒక మనిషి అధికారంలోకి వచ్చినపుడు, ఎం. ఎల్. ఎ. పదవిలోకి, మంత్రి పదవి లోకి వచ్చినప్పుడు అతనిలో ఒక విధమైన అహంకారం బయలుదేరుతుంది. అది ఎట్లా బయలుదేరుతుంది అన్నది అర్థం కాదు. అహంకారం అన్నది — నేను — అన్నది మనలను ఎపుడూ వెంటాడుతూ ఉంటుంది. గురుమూర్తి గారు ఎం. ఎల్. ఏ. గా ఉండికూడ, ఆ అహంకారానికి, ఆ ఈ శోకు లోనుకాకుండా తమ జీవితాన్ని నడపగలిగారు. వారు మంత్రిపదవిని చాలా సౌమ్యంగా నిర్వర్తించారు అంటే అది చిన్నవిషయం కాదు, ఇందాక ఒకరు చెప్పారు. మనం ఒక పదవిలోకి — మంత్రిపదవిలోకి రాగానే మనలను మనమే మర్చిపోయి క్రింద నడిచేవారు, ప్రపంచంలో ఉన్నవారు మన కేమిటి లెక్క, నేనే సర్వస్వము అని ఆలోచన చేసేవారు లేకపోలేదు అని మిత్రులు చెప్పారు. అది సత్యము, అది ఆ మంత్రి, ఆ ఎం. ఎల్. ఎ తప్పుకాదు. అది సృష్టిలోపల ఉన్న రహస్యము. మనలను ప్రతిసారి ప్రతి అడుగులో ప్రతిచోట అంధులను చేసేది యీ ఈగో — ఇది మనలను వెంటాడి పీడిస్తూనేఉంటుంది. కాని గురుమూర్తిగారు మంత్రిపదవిలో ఉండికూడ అటువంటి దానికి లోనుకాకుండా ఎంతో సౌమ్యంగా మంచిపద్ధతులపైన నడిపించుకొంటూ వచ్చారు. వారి త్యాగం విషయం కూడ మనం అర్థం చేసుకోవాలి. అది మామూలు విషయం కాదు. ఈ అలజడి బయలు దేరిన రోజులలో ప్రప్రథమంగా రాజీనామా చేసినటువంటి మంత్రులలో గురుమూర్తిగారి [illegible] స్థానం దొరికింది. వారికే పదవీ వ్యామోహం ఉన్నట్లయితే వారు రాజీనామా చేసిఉండరు. పదవికోసం ప్రాకులాడుతూ దానికోసం 24 గంటలు తిరిగేవాళ్ళ లాగా, వారు కూడ తిరిగిఉంటే యీరోజు అసెంబ్లీలో ఇంతమందిసభ్యులు అన్ని పార్టీలవారు ఇంత సేపు వారిని గురించి చెప్పటం అన్నది జరిగి ఉండేది కాదు. అటువంటికీర్తి సంపాదించుకొన్నటువంటి మహానుభావుడు గురుమూర్తి. మృత్యువు అన్నది మనలను వెంటాడుతూనే ఉంటుంది. వారు ఈరోజు ముందుదారిపట్టారు. ఇదివరకు అసెంబ్లీకి వచ్చిన సభ్యులలో చాలా మంది ఆ దారి పట్టారు. ఇవాళ గురుమూర్తి గారు ముందు పోయారు. వారి వెనుక మనం కూడా పోయేవాళ్ళ — మార్గంలో ఉన్నాము. నిన్న గడిచి యీరోజు వచ్చేటప్పటికి మన జీవితంలో ఒక రోజు తరిగిపోయింది అన్నది మనం విస్మరించకూడదు. నిన్న మనకు కనబడిన వ్యక్తి నాడు మనకు కనపడని పరిస్థితి ఉన్నదంటే — ఏవాడు ఎట్లా జరుగుతుందో తెలియదు. వారు ఏవిధంగా నిస్వార్థజీవితాన్ని, క్లీన్ జీవితాన్ని, మచ్చలేనటువంటి జీవితాన్ని నడపగలిగారో, దానిని మనం అనుసరిస్తూ వారిని ఒక మార్గదర్శిగా తీసుకొని వారు వదలిపెట్టిన విషయాలను మనం ఆచరిస్తే ఉచితంగా ఉంటుందని చెబుతూ, నా తరఫున వారియొక్క కుటుంబానికి నా సానుభూతి తెలుపుతున్నాను. ఈ సభ వాయిదా వేసిన తర్వాత మనమందరం కలిసి వారియొక్క ప్యూనరల్ సెర్మనీలో చేరటానికి పోగలమని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను వారి ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చు గాక అని కోరుతున్నాను.

శ్రీ ఎ. భాస్కరరావు (కంకిపాడు) :—అధ్యక్షా, పూజ్యులు గురుమూర్తిగారు కీర్తిశేషులు అయినారు అన్నమాట చాలా విచారాన్ని కలుగజేస్తున్నది. నాకు వారితో శాసనసభకు వచ్చిన తర్వాతనే పరిచయం. అయినప్పటికీ ఎన్ని పర్యాయాలు వారిని కలిసినా, ఎంతమంది ఉన్నా, వెంటనే వారితో మాట్లాడటం సంభవించేది. చాలా సహృదయంతో మాట్లాడించేవారు. మన సామాన్యులకు సమీపంగా ఉండే మనిషి. వారి జీవితం నుండి నేర్చుకోవలసింది ముఖ్యంగా ఇది. గత సంవత్సరం మన రాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితులలో వారిని ఒక మాట నేను అడగటం సంభవించింది. "మీరు రాజీనామా ఇచ్చారు; ఇది ఏ కారణంవల్ల" అని వారిని అడిగినపుడు వారు చెప్పినది ఏమిటంటే "మంత్రులుగా ఉండి మాత్రమే విశాలాంధ్రను ఆమోదించడం అన్నది సాధ్యం కాదేమో—ఏ ఆశయంకోసమైతే ప్రయత్నం చేస్తున్నామో, ఏ విశాలాంధ్రను నిలబెట్టుకోవడానికైతే ప్రయత్నం చేస్తున్నామో, దానిని నిలబెట్టుకోవడానికి మన పదవినికూడ త్యాగం చేయటం అవసరమేమోనని నేను భావించాను; మంత్రిగా ఉండి ఎవరిని ఒప్పించలేని స్థితిలో, ప్రజా సేవకుడుగా ఉండి చాలా మందిని ఒప్పించటానికి అవకాశాలు ఉన్నవని నేను భావించాను. ప్రత్యేక రాష్ట్ర వాంఛకోసం మాత్రమే నేను రాజీనామా ఇచ్చాననే అపార్థం మీరు ఎవరూ పెట్టుకోనక్కరలేదు. నా అభిప్రాయం—మంత్రిపదవి నుండి బయటకు వచ్చి ప్రజలను సేవించటం ఒకటిమాత్రమే కాకుండా విశాలాంధ్రకు అందరిచేత ఒప్పించటానికి నాకు అవకాశం ఉంటుందనే కారణంతో రాజీనామా ఇచ్చాను అని వారు చెప్పారు. అది చాలా నిజమైన విషయము అవసరము కూడ. ఈ రోజు పదవిలోకి వచ్చిన మనిషిని చూస్తే ప్రజలకు అది ఒక రకమైనటువంటి తక్కువ దృష్టి కలుగుతున్నది. ఒక అసూయ కూడ కలుగుతున్నది. ఈపరిస్థితికి దూరముగా ఉంటూ తాను నమ్మిన సమస్యకు న్యాయం చేకూర్చటానికి అవసరమైనపుడు త్యాగం కూడ చాలా అవసరము. ప్రజాస్వామ్యవ్యవస్థలో ప్రజలలో సన్నిహితంగా మెలిగే త్యాగమూర్తులు లేకపోతే యీ వ్యవస్థకు సరియయిన న్యాయం జరగదు. ప్రత్యేక రాష్ట్రంవల్ల కాకుండా, విశాలాంధ్రవల్లనే ప్రజల యొక్క సమైక్యత నిలబడుతుంది, అభ్యుదయంకలుగుతుంది అని అనుకొన్నప్పుడు దానికి ఎంతటి త్యాగమైనా చేయవలసిన అవసరం ఉన్నదని గుర్తించి ఆ త్యాగం చూసిపెట్టిన గురుమూర్తి గారు ఇంతలోనే పోతారని మనమెవ్వరం అనుకోలేదు. వారి జీవితం నుండి యీ న్యాయం నేర్చుకొని మెలగటం సర్వదా మంచిది అని చెబుతూ వారి ఆత్మకు శాంతి కలగానికి భగవంతుని ప్రార్థిస్తున్నాను. జైహింద్.

రెవిన్యూశాఖ మంత్రి (శ్రీ పి. తిమ్మారెడ్డి) :—అధ్యక్షా, హైదరాబాద్‌కు వచ్చిన 1956 నుండి నాకు దగ్గరగా ఆప్తులుగా ఉన్న స్నేహితులలో గురుమూర్తి గారు ఒకరు. మామూలు జీవితంలో హెచ్చుమందికి దగ్గరగా ఉండేవారు కొద్దిమందే కనబడతారు. కొద్దిమందికే హెచ్చుమందికి దగ్గరగా కనపడే అవకాశం దొరుకుతుంది. ఆ విధంగా ఆలోచన చేసినపుడు—హైదరాబాద్ పట్టణంలో గురుమూర్తిగారు ఎవరికి దగ్గర ఆప్తులు అంటే, ముఖ్యమంత్రి గారి దగ్గరనుండి, శాసనసభలో ఉన్నటువంటి పెద్దలదగ్గర నుండి, శాసనసభకు బయటఉండే పెద్దల

దగ్గర నుండి ఎంత ఆప్తుడుగా ఆయన ఉన్నారో, అదే విధ గా సామాన్యంగా కూలీనాలి చేసుకొనే మనిషికి, చిన్న వ్యాపారం చేసుకొనే మనిషికి కూడ ఆప్తుడుగా ఉన్నారు. సామాన్యంగా కూలినాలి చేసుకొనే మనిషికి, చిన్న వ్యాపారము చేసుకొనే మనిషికి "నాకు ఏ న్యాయ సహాయం దొరుకుతుందేమో, ఎవరి దగ్గర దొరుకుతుంది" అని కాంక్షించే ప్రతి ఒక మనిషికి ఆయన దగ్గరగా ఉన్నాడని మనవిచేస్తున్నాను. ఆయనదగ్గర నేర్చుకోవలసినవి చాలా ఉన్నాయి. ఆయన పుట్టుకతోనే పెద్దమనిషి. గురుమూర్తి గారిని గురించి ఎవరైనా నిమర్శనా పూర్వకంగా ఒక మాటమాట్లాడతారేమోనని నేను చాలకాలం నుండి చూస్తున్నాను. ఎవరినోట కూడ ఆయనను గురించి విమర్శనాత్మకమైన మాట నేను విన లేదు. వారి కుటుంబంతో మా కుటుంబానికి కొంచెం దగ్గర వారి ఇంటి విశేషాలు విన్నప్పుడు —ఆయన ఒక ఆదర్శమైన కుమారుడుగా, ఆదర్శమైన తండ్రిగా, కుటుంబీకుడుగా—ఏ కోణం నుండి చూసినా ఆదర్శ ప్రాయుడుగా గురుమూర్తి గారు నిలబడతారు. ఆయన పుట్టింది ఒక ఉన్నత కుటుంబంలో. కాని ఆయన హృదయం శ్రామికుల మీద ఉండేది. ప్రత్యేకంగా హ్యాండ్లూమ్ ఇతర శ్రామిక కూలి నాలి చేసుకొని చెమట మీద బ్రతికే జనంతో ఆయనకు ఎక్కువ ప్రేమ. ఆయనను నాయకుడుగా నేను చూస్తున్నాను, తాను అధ్యక్షుడు అయిన తర్వాత నెల్లూరు, గుంటూరు, కృష్ణా, వెస్టుగోదావరి, నల్గొండ, కర్నూలు, చిత్తూరు జిల్లాలలో జిల్లా రాజకీయసభలు పెడితే తాను అధ్యక్షుడుగా మొదట మాట్లాడే అవకాశం ఉన్నది. మాట్లాడేటపుడు ఇతర విమర్శలతోపాటు ఐడియాలజీ గురించి కొంత మాట్లాడటం మనకు సాంప్రదాయము. మామూలుగా ఐడియాలజీ గురించి మాట్లాడేటప్పుడు మనుష్యులు చెవులు ప్రక్కకు త్రిప్పుకోవడం వాడుక. కాని గురుమూర్తిగారు తాను నమ్మిన ఐడియాలజీ గురించి మాట్లాడితే తన పార్టీకి సంబంధించిన వారే కాదు. యితర పార్టీలకు వారు కూడ ఈయన మాట్లాడే మాటలలో ఏదో మనం ఆలోచించే విషయం ఉన్నదని ప్రతి ఒక్కరి దృష్టిని ఆకర్షించే విధంగా మాట్లాడినారు. మామూలుగా మనకు తెలిసినదే గురుమూర్తి గారి అనారోగ్యానికి కారణం, రామస్వామి గారు చెప్పినట్లు యింత చిన్నవయస్సులో మరణించడానికి కారణం ఆయన తన స్నేహితులు, తన అభిమానులు, తన హితులు అని అనిపించుకొన్న వారిని గురించి దుఃఖపడటమేమోనని మనవిచేస్తున్నాను. మనుష్యుల ఆలోచనలకు హద్దులు లేకుండా మానవత్వానికి దూరం అవుతున్నామేమో, దేశ హితానికి దూరం అవుతున్నామేమోననే ఆలోచన లేకుండా ఎవరిని అయితే తాను ప్రేమించాడో, స్నేహితులు అనండి, నాయకులు అనండి, కోవర్కర్స్ అనండి, అభిమానులు అనండి, ఫాలోయర్స్ అనండి, యితరులకోసం తాను దుఃఖించి బాధపడి తనఆరోగ్యాన్ని కోల్పోయినాడు అని మనవి చేస్తున్నాను ఇది ప్రకృతిలో ఒకభాగం. జననం తోటే మరణం కూడ. ఆయనను ఆదర్శంగా ఎంచుకుంటే ఆయన జీవితంలో ఉండే లక్షణాలు మనస్సులో పెట్టుకొని, యింత గొప్పగా యిక్కడ ప్రశంసిస్తున్నాము, ఆయన దేశాన్ని ఏ రకముగా ప్రేమించినాడో, రాష్ట్రాన్ని ఏ రకంగా ప్రేమించినాడో మనం యిక్కడ మాటలు గొప్పగాచెప్పి ప్రశంసిస్తున్నాము :

ప్రశంశను మనస్సులో పెట్టుకోవాలి. గురుమూర్తిగారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. గున్నయ్య (పాతపట్టణం) :—అధ్యక్షా, బి. వి. గురుమూర్తి గారి మరణవార్త ఈ దినం తెల్లవారి రేడియోలో విని ఎన్నడు లేనటువంటి దుఃఖాన్ని, ఆవేశాన్ని పడ్డాము. వారియొక్క చరిత్ర మన శాసనసభ చరిత్ర క్రింద ప్రభుత్వం గాని, శాసనసభ్యులు గాని సృష్టించి దేశ భవిష్యత్తును ప్రజా నాయకులు నిలబెట్టుకోవాలనే విషయం మన గురుమూర్తిగారిల్లనే నిదర్శనం అవుతుంది. కాబట్టి భవిష్యత్ కాలంలో ప్రాథమిక విద్య, ఉన్నత విద్య విద్యార్థులకు తెలపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 1952 వ సంవత్సరంనుంచి వారికి నాకు పరిచయం కలిగింది. వారు మంత్రి పదవిలో అనేకమైన అధికారాలను స్వీకరించారు. ప్రజలు రిప్రజెంట్ చేసినప్పుడు ఏది అన్నారో అదే చేసినటువంటి వారిలో వారు ఒకరు. పదవులు ఉండవచ్చు. పోవచ్చు. పదవులలో ఉన్నవారు ఒకటి అని యింకొకటి చేస్తారు. ఆయనకు అలాంటి అలవాటే లేదు. ఏదైనా ప్రజలకు సంబంధించి రిప్రజెంట్ చేసినప్పుడు తప్పకుండా ఏది అన్నారో అదే చేసేవారు. 1962 లో వారు మంత్రిగా మా జిల్లాకు వచ్చారు. ఎక్కడా ప్రోగ్రామ్ లేను ఏమీ లేదు. రిజర్వుడ్ కాన్‌స్టిట్యుయన్సి నా ఏరియా. నా ఏరియా పర్యటిస్తే బాగా ఉంటుందని చెప్పినాను. నేను చెప్పినప్పుడు కలెక్టరుగారుకూడ ఉన్నారు. గున్నయ్య పేద కుటుంబం నుంచి వచ్చినవాడు. అది రిజర్వుడ్ ఏరియా. తప్పకుండా వెడదాము అన్నారు. ఒక రోజు అంతా నా ఏరియా అంతా పర్యటన చేసి, ఒక సామాన్య కుటుంబం నుంచి మీరు ఎన్నుకొన్నటువంటి ప్రతినిధి. మీ తరపున శాసనసభ ద్వారా ప్రభుత్వానికి మంచి రిప్రజెంటేషన్ చేస్తున్నాను. ఇలాంటి వాడిని "మీరు ఎన్నుకొన్నారు. అని 62 ఎన్నికల తర్వాత నా ఏరియాలో ఎంతో మంచి హృదయంతో నన్ను ఎన్నుకొన్న పెద్దలందరికి తెలియజేశారు. అప్పటిది యింతవరకు నా ఏరియాలో ఉన్నటువంటి పెద్దలు ఓటర్లు వారి మాటలు మరువకుండా గత ఎలక్షన్‌లో కూడ వారంతా ఎంతో తోడ్పడ్డారు. లక్షలు ఖర్చు పెట్టినటువంటి వారు కూడ నన్ను జయించడానికి వీలు లేకపోయింది. అలాంటి వారు ఈనాడు మన శాసనసభలో లేనందువల్ల మన రాష్ట్రానికే కాదు. భారత దేశానికే తీరని నష్టం వాటిల్లుతున్నది. వారి ఆత్మకు శాంతి కలగాలని పరమేశ్వరుని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి హృదయపూర్వకమైన సానుభూతి తెలియజేస్తూ శెలవు తీసుకొంటున్నాను.

Sri K. Brahmananda Reddy :—As a mark of respect to the departed leader, all the Government Offices in the twin Cities have been ordered to be closed today.

శ్రీ పి. నరసారెడ్డి (నిర్మల్) :—అధ్యక్షా, గురుమూర్తిగారు అకాలంగా చనిపోవడం తీరని లోటు అని మనవిచేస్తున్నాను. ప్రాంతీయ అధ్యక్షులు చొక్కారావుగారు మమ్ములనందరిని నేడు, గురుమూర్తిగారితో సహా ఈ రీజినల్ కమిటి యిన్స్యూన్ కొన్ని మాట్లాడాలని ప్రొద్దునే టైమ్ ఇవ్వవలసి పిలిపిచ్చినారు. కాని హఠాత్తుగా 6 గంటలకు గుండె జబ్బుతో ఓల్డు ఎమ్.ఎల్.ఏ. హాస్టల్‌లో

ఉన్న సభ్యులందరికి ఈ దుఃఖ వార్త తెలిపినారు. అనేకమంది సభ్యులు, పెద్దలు గురుమూర్తిగారి చరిత్ర సేవ గురించి సోదరులు అర్పించినారు. నేను వారికి సన్నిహితంగా ఉన్నాను. ఈ కొద్దిరోజులలో వారు ముఖ్యంగా తెలంగాణ సమస్యపై ఢిల్లీ వెళ్ళే, డెలిగేషన్‌లో, ప్రాంతీయ కమిటి సమావేశం, సబ్ కమిటి చర్చలలో సిన్సియర్‌గా దీక్షతో యిది పరిష్కారం కావాలి, ఈ ప్రాంతంలో ఉండేవారికి శాంతిభద్రతలు ఉండాలి, ఈ సమస్యలన్నీ తీరాలి అని దీర్ఘంగా కృషి చేసేవారిలో వారు ఒకరు. వారి కారెక్టర్ గురించి నేను ఎక్కువగా చెప్ప వలసిన అవసరం లేదు. ముఖ్యంగా వారు అహంకారాన్ని, కామాన్ని జయించిన వారు. మాలాంటి యువకులకు ఆదర్శప్రాయంగా, రాజకీయ జీవితములో మనం వుండి, సేవ చేయాలంటే ఏ మాదిరిగా చేయాలి? అని పూరికే చెప్పడమే గాకుండా, ఆచరణలోకూడా పెట్టి, చూపించేవారు. 'సోషలిజం' అనే నినాదం కాంగ్రెసుపార్టీ తరపునుంచి మనందరం అంటున్నాం. కేవలం ఆ మాటను, నినాదాన్ని అనడమేగాకుండా, మనం దానికి సంబంధించి ఏమిచేయగలుగుతాము? అని అందరినీ పిలిచి, ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ఆచరణలో పెట్టాలని దీక్ష తీసుకున్నవారిలో వారొకరు. వారు కాంగ్రెసు ప్రెసిడెంటు అయినప్పటికి, పెద్దవారు అయినప్పటికి, మనందరివద్దకూ రావడం, ప్రతి సమస్యపైనా "ఏమి చేద్దాం" అని ఆదుర్దా చూపడం, ఎంతో సిన్సియర్‌గా అందుకు ప్రయత్నించడం ఆయన గొప్పతనాన్ని నిరూపిస్తున్నవని మనవిచేస్తున్నాను.

ఈలోగా — మాదేవ్‌షా (M. L. A.) గారి ఆహ్వానంపై - వుట్నూరు — యాన్యువల్ కాన్ఫరెన్సు ఆఫ్ ట్రైబల్స్ కేసలాపురంలో ప్రతి సంవత్సరం అవుతుందని చెప్పినప్పుడు — ఆయన ట్రైబల్స్‌యొక్క అభివృద్ధికి, తెలంగాణా ప్రాంతంలో వున్న వీరికి సంబంధించి మనం ఏమి చేయగలం, ట్రైబల్స్‌యొక్క బ్రతుకులను ఏ విధంగా మెరుగుపరచేవిధంగా కాంగ్రెసుపార్టీనుంచి మనం ఏమి చేయగలం అనే విషయాన్ని గట్టిగా పట్టించుకుని ఏదయినా చేయాలనే ఉద్దేశంతో వారు అక్కడికి రావడం జరిగింది. ఎడ్ల జతలను పూన్చి, పెద్ద ఊరేగింపుతో, ఒక రథంపై వారిని కూర్చోబెట్టి వారిని తీసుకొచ్చినప్పుడు — వీరందరూ, ఎంతో ఆశతో కాంగ్రెసుపై, మనపై అభిమానంతో వున్నారు; మనం వీరికి ఏమి చేయ గలుగుతాము అని అప్పటినుంచి, యీ కాన్ఫరెన్సు అయిన తరువాత, మనం గాంధీభవన్‌లో కూర్చుని, సభ్యులందరమూ కూర్చుని, వీరిడెవలప్‌మెంటుగురించి, యితర సమస్యల గురించి అన్నీ దీర్ఘంగా ఆలోచించి, ఆచరణయోగ్యంగా ఏమి చేయగలుగుతామనేది ఆలోచించి, ముఖ్యమంత్రిగారిని కలుసుకుని, ప్రభుత్వాన్ని కలుసుకుని, ఏమైనాసరే వారికితగ్గట్టుగా పనులు చేయాలనే ఆదుర్దాతో మొన్ననే వచ్చారు. రాజకీయ జీవితంలో పూరికే స్లోగన్ మాంగరింగ్ గాక' ఇంప్లిమెంట్ చేయిడం మన కర్తవ్యంగా భావించాలనే వారి ఆశయం మాలాంటి యువకులకు ఆదర్శప్రాయంగా వుంటుంది. వారి కుటుంబానికి సానుభూతిని తెలియచేస్తూ నేను మీ వద్ద సెలవుతీసుకుంటున్నాను.

**Mrs. M. Godfrey (Nominated):-** Mr. Speaker, Sir, It was indeed a great shock to me this morning when I heard the news over th

Radio about the sudden demise of our dear friend Mr. Gurumurthy. He was indeed a friend to all and he always did his best to satisfy everyone. Only yesterday I was discussing with him the prospects of jobs for our young boys and he told me "don't worry Mrs. Godfrey, I shall also consult the other Ministers and see whether we can get all our boys employed."

In his death, the people of Andhra Pradesh have lost a sincere friend and a brother. A calm and unassuming worker and one who did his best to keep the peace of the State, his love to the people was so great that he willingly relinquished his Ministership so that peace and love may prevail among people. We should at least now follow ideals for which he loved and worked so that we may prove to be his true friends.

My people and I join the Chief Minister and others in all that they have expressed and pray that God give eternal happiness to his soul and peace and consolation to the members of the bereaved family.

శ్రీ కె. సి. శ్రీరంగయ్య (సింగనమాల): —అధ్యక్షా, గురుమూర్తిగారి మరణం మా వైశ్యులోకానికి అంధకారబంధురం. మా వైశ్య జాతిలో గురుమూర్తిగారు నిజంగా ఒక అమూల్యమైన రత్నంవంటివారు. అలాంటి రత్నాన్ని యీ రోజున కోల్పోయినామంటే—మాకు ఎంత బాధగా వుంటుందో చెప్పడానికి వీలులేదు. మేము కొత్తగా శాసనసభలోకి వచ్చినప్పుడు, మాకు ఏమైనా అవసరాలు వుంటే, ప్రజారంగములో ఏమైనా విషయాలు వుంటే, వారితో చర్చించినప్పుడు, వారు శాంతంగా, సానుభూతితో తన బిడ్డలవలె మమ్ములను దగ్గర చేర్చి, మాకు సలహాలు యిస్తూవుండేవారు. తరువాత, అనుకోనివిధంగా వారు మంత్రి పదవినుంచి తొలగిపోవడం జరిగింది. ఆ తరువాత, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుగా అయినారు. మాకు చాలా గర్వకారణమైనది. సరే, మాకు సలహాలు యిచ్చేవారు వున్నారు; మేము ఏమైనా తప్పులు చేస్తేకూడా, మమ్ములను మన్నించేవారు వున్నారు అనుకున్నాం. అయితే, అలాంటిదికూడా యీ రోజుతో తీరిపోయింది. వారి ఆత్మకు మా ఆలిండియా ఆర్యవైశ్యుల తరపున, నా తరపున, నా నియోజకవర్గం ప్రజల తరపున శాంతిని చేకూర్చవలసినదిగా కోరుతున్నాను. వారి కుటుంబానికి సానుభూతిని తెలియచేస్తున్నాము. పునర్జన్మ అంటూవుంటే వారు మరల వైశ్యజాతిలోనే జన్మించేట్లు అనుగ్రహించవలసినదిగా భగవంతుని ప్రార్థిస్తు సెలవు తీసుకుంటున్నాము.

శ్రీ మహమ్మద్ కమాలుద్దీన్ అహమ్మద్ (జనగామ్): —అధ్యక్షా, ఒకే మానవుడిలో అన్ని గుణగణాలూ వుండడం అసంభవం, అయినప్పటికీ, గురుమూర్తిగారు అటువంటివారిలో ఒకరని నేను భావిస్తున్నాను. కొన్ని రోజులుగా వారితో సన్నిహితంగా వుండే భాగ్యం నాకు కలిగింది. వారియొక్క ఆలోచనలోని శుభ్రత, వారి కదలికలోని స్నేహభావం మరియు ప్రజాసేవలో ఒక కార్యకర్తయొక్క స్పిరిట్ ఆయనలో వున్న యివన్నీ మనందరికీ ఆదర్శప్రాయంగా కనబడతాయి. ఈ రోజున మనందరినీ వారు విడిచిపెట్టి వెళ్ళిపోవడం ఎంతో బాధాకరమైన విషయం. భగవంతుడు ఆయన ఆత్మకు, వారి కుటుంబానికి శాంతిని కలిగించవలసినదిగా కోరుతూ నేను సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ మాగంటి వెంకటనారాయణ (ఏలూరు) :— అధ్యక్షా! చాలా హృదయవిదారకమైన వార్తను హైదరాబాదులో వుండి కూడా, ఉదయం రేడియో వార్త మాత్రమే విని, నిర్ఘాంతపోయినవారిలో నేను కూడా ఒకడిని. శ్రీ గురుమూర్తిగారితో పరిచయం విశాలాంధ్ర ఏర్పడిన తరువాత మాత్రమే అయినప్పటికీ, ఎప్పుడు, ఏ విధంగా వారిని పిలిచినా, పలుకరించినా, నన్ను సోదర కార్యకర్తగా— ఒక సామాన్య కార్యకర్తను కూడా— ప్రతివారినీ ఆదరించి, ప్రేమించే మనుషులలో నాయకులలో ఆయన ఒకరు. ఉదాహరణకు వారికి నాకు ఎక్కువ పరిచయం లేని రోజుల్లో, ఏలూరు పట్టణ మునిసిపల్ ఎన్నికలు రావడం, ఆ సందర్భంలో పార్టీలో కొంచెం కలతలు రావడం, చైర్మన్ ఎన్నిక విషయంలో, వారు అప్పుడు పశ్చిమ గోదావరిజిల్లాలో ఒక మారుమూల గ్రామంలో వున్నప్పుడు, వారియొక్క సహాయంగాని, పలుకుబడి గాని మాకు అవసరమని భావించి వారిని అడిగినప్పుడు, అడిగిన వెంటనే వారు అక్కడికి రావడమేగాక, ఏలూరు పట్టణంలో ఒక అరగంటగాని, గంటసేపుగాని వుండమంటే 'అవసరమైతే ప్రజాశ్రేయస్సు కొరకు, పార్టీ విజయం కొరకు నేను ఒక గంట, రెండు గంటలు కాదు, అవసరమైతే ఒకరోజు అయినా వుంటాను' అన్నారాయన. మిగిలిన కార్యక్రమాలన్నీ రద్దు చేసుకుని, ఏలూరు పట్టణానికి వచ్చి, ప్రజాశ్రేయస్సు కొరకు పార్టీ విజయం కొరకు తోడ్పడిన నిజమైన కాంగ్రెసు మహానాయకుడు ఆయన అని చెబుతున్నాను. అందులో ఎటువంటి సందేహమూ లేదు. అంతేకాదు— మిత్రులు అనేకమంది చెప్పినట్లుగా, భగవంతుడు ప్రతి మనిషికి ఐశ్వర్యం, సరస్వతి కటాక్షం బృహస్పతి వర్చస్సు యివన్నీ ఒక్కసారి యివ్వడు. ఒకరికి ఐశ్వర్యం వుంటే బుద్ధి తక్కువగా వుంటుంది. ఇంకొకరికి చదువు ఎక్కువ తక్కువగా వున్నప్పటికీ ఐశ్వర్యం వుంటుంది. వీటన్నింటినీ కూడా కలబోసి బృహస్పతి బుద్ధిని, లక్ష్మీసరస్వతుల కటాక్షమును అన్నింటినీ మేళవించి, గురుమూర్తిగారిలో రంగరించి పోసినట్లుగా వుంటుంది.

సమాచార, పౌరసంబంధశాఖ మంత్రి (శ్రీ ఎ. వాసుదేవరావు) :— అధ్యక్షా, కీర్తిశేషులైన గురుమూర్తిగారితో 1950 వ సంవత్సరమునుంచి పరిచయము వున్నవాడను నేను. గురుమూర్తిగారు ఒక కార్యకర్తగా జీవితం ప్రారంభించేసి ఏ హోదాలో వున్నా కార్యకర్తగానే వ్యవహరించి మరణాన్ని కూడా కార్యకర్తగా పొందిన మహావ్యక్తి. చావు అనేది తప్పదని ప్రతివారికీ తెలిసినప్పటికీ సర్వసాధారణంగా చావంటె భయపడతారు. గురుమూర్తిగారికి తాను యిట్లా చనిపోతానని తెలుసుననే నేననుకుంటున్నాను. ఎందుకంటె వారు గతనెల పదవతేదీన 28 వ తేదీన నల్లగొండజిల్లా వచ్చినప్పుడు నా ఆరోగ్యం బాగా లేకున్నా నూతనంగా తీసుకున్న యీ బాధ్యతను నిర్వహించడం నా బాధ్యత, దీనిని నేను విస్మరించజాలను అని చెబుతూ వుండేవారు. ఎప్పుడేనా పోవలసిందేకదా, దానిని గురించి ఎక్కువగా ఆలోచించడం వల్ల మనకు బాధ తప్ప మరేమీ లేదనే అభిప్రాయం ఆయన తెలిపినప్పుడు చావును తేలికగా, సంతోషంగా ఆహ్వానించే వ్యక్తిగా గురుమూర్తిగారు కనబడ్డారు. [illegible]

ఆయనంటే ఉన్న అభిమానం, ప్రేమ మరి అనుసరించాయని చెప్పడంలో సందేహం లేదు. ఆయన మంచి స్నేహితుడు, సమైక్యతా సిద్ధాంతాల మీద గట్టి నమ్మకం గలవారు, గొప్ప మానవతావాది. వ్యక్తిగతంగాని, భాషాపరంగా కాని, ప్రాంతీయపరంగా కాని ఏ దురభిమానాలకూ లోనుగాకుండా సమైక్యత–ఐకమత్యమే పుష్టి నిస్తుందనే విశ్వాసంగలవారు గురుమూర్తిగారు. వారు విడిచి పెట్టి వెళ్ళిన ఆశయాలను నెరవేర్చే శక్తి భగవంతుడు అందరికీ సమకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి ఆత్మకు శాంతికలగాలని కోరుతున్నాను.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం) :—అధ్యక్షా! శ్రీయుత గురుమూర్తి గారి మరణవార్త వినగానే దిగ్భ్రాంతి చెందాను. నిన్న 12 గంటలకు నేనూ రజబ్ అలీగారూ మాట్లాడుతూ యీ సౌధములో వారిని కలవడం జరిగింది. గురుమూర్తిగారితో నాకు 1962 నుంచీ పరిచయం వుంది. వారి గుణగణాలను చెప్పడానికి నేను అర్హుడను కాను కాని వారిలోని గొప్పతనం ఏమంటే వారు గాంధేయ సిద్ధాంతాలను నమ్మినవారు. చాలా నిర్మల. నిరాడంబర జీవితం అవలంబించినవారు. మంత్రి హోదా వున్నా, సామాన్య వ్యక్తిగా వున్నా పని చేసేటటువంటివారు ప్రపంచంలో చాలా తక్కువమంది వుంటారు. వారు చూపించిన మార్గదర్శకత్వమును మనమంతా పాటించాలనీ, వారి ధ్యేయాలను మనం ముందుకు తీసుకువెళ్లాలనీ కోరుతూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన యీ తీర్మానాన్ని బలపరుస్తూ భగవంతుడు శ్రీ గురుమూర్తిగారి ఆత్మకు శాంతి కలుగజేయాలని కోరుతూ నేను సెలవు తీసుకొంటున్నాను.

Sri Vasudeva Krishnaji Naik (Gaganmahal) :—Mr. Speaker, Sir, I associate myself with the motion moved by the Leader of the House and the sentiments expressed by the hon. Members.

It was indeed a surprise and shock to me when this morning I heard the news of the demise of Sri B. V. Gurumurthy. I had been associated with him not in one field but in various fields. We had worked together, we had fought together and uprooted the base of the old feudals, in the former Hyderabad State. My memory fails in taking count of the achievements we had obtained together in our association during the period of independence struggle and our fight against feudalism. He took prominent part in the political, Social, cultural and other various fields in the former Hyderabad State. After the formation of Andhra Pradesh he played a prominent role in various sectors. As has been said by many speakers just now, he worked as an ordinary worker but not as a Leader. It is a shock to know that today he is not amongst us.

I pray to the Almighty that his soul may rest in peace and that the members of the bereaved family face the loss with courage and fortitude.

శ్రీ ఎ. వి. కె. రావు (కాకినాడ) :—అధ్యక్ష మహాశయా, ఈనాడు చాలా విచారకరమైనదినం. గత మూడు సంవత్సరాలనుంచి మనమందరం కలిసి 4 కోట్ల ఆంధ్ర ప్రజల యొక్క సౌభాగ్యం గురించి కృషి చేయడంలో—ఏ పార్టీలో ఏ భాగంలో ఏ స్థానంలో కూర్చున్నప్పటికీ కూడా, ఏ ఉద్దేశాలు వున్నా

ప్పటికీ కూడా — మన సహచరుడుగా కృషి చేసిన శ్రీ బి. వి. గురుమూర్తి గారు అస్తమించడం నమ్మ శక్యం కాకుండా వున్నది. నిన్నటి రోజున బ్యాంకుల నేషన లైజేషను చట్టమును కొట్టివేస్తూ వచ్చిన వార్త ఎంత పిడుగుపాటుగా వచ్చిందో అంతకంటె పిడుగుపాటు వార్తలా ఈనాడు శ్రీ గురుమూర్తి గారి మరణ వార్త మనకు వచ్చింది. శాసన సభలో ఆయన పెద్ద ఆర్భాటము చేసే మనిషి కాదు. ఆయన ఏదో ఒక మూల వుండి వింటున్నాడా అనే పరిస్థితులలో చూశాము మనం. ఆయన మరణం చాలా దురదృష్టకరం. కష్టాలన్నీ కూడా జీవించి వున్న వారికే చనిపోయిన వారికి ఏ కష్టాలూ లేవు. కాని తక్కువ వయస్సులోనే ఆంధ్ర ప్రదేశ్ లో మనమధ్య పని చేసిన ఒక ప్రజా సేవకుని మరణం మనలను విచారసాగరంలో ముంచివేయక తప్పదు. ఆ భారతమాత ఉత్తమ పుత్రుని అనుభవాల నుంచి మనం గుణపాఠాలు నేర్చుకోవాలి. మొదటి బడ్జెటు సెషనులో ఆయన ట్రెజరీ బెంచీలలో కూర్చున్నారు. అప్పుడు వారిలోని ప్రత్యేకత ఏమంటే — వారు వారి బాధ్యతను నిర్వహించే వ్యక్తిగానే కనుపించారు. రెండవ బడ్జెటు సెషనులో వారు సాధారణ శాసనసభ్యుడుగా కూర్చున్నారు, అప్పుడు కూడా వారిలో నాకు భేదమేమీ కనుపించలేదు. మూడవ బడ్జెటు సమావేశములో యిప్పుడు రెండు మూడు రోజులు గవర్నరు ప్రసంగంమీద చర్చ జరుగుతున్నప్పటికి ఆయన ఒకప్పుడు నాయకుడుగా వున్నప్పటికీ కూడా నిజంగా ఒక సామాన్య వ్యక్తిగానే యీనాడు మన 4 కోట్ల ఆంధ్ర ప్రజలు భరిస్తున్న భారాన్ని మోస్తూ, ఇక మోయడం కష్టమేమోనని మనలను విడిచి పెట్టి వెళ్ళి పోయాడా అనిపిస్తున్నది. సమైక్యతకోసం, ఉదారబుద్ధితో నాలుగుకోట్ల ఆంధ్ర ప్రజల సౌభాగ్యం గురించి కంకణం కట్టుకోవడంలోనే మనం కోల్పోయిన సహచరునికి, మిత్రునికి నిజమగు సంతాపాన్ని ప్రకటించిన వారమేమవుతామని నా ఉద్దేశం. శాసనసభా నాయకులు, ప్రతిపక్ష నాయకులు వెలిబుచ్చిన ఉత్తమభావాలతో నేను ఏకీభవిస్తూ కూర్చుంటున్నాను.

శ్రీ కె. మునుస్వామి (సత్యవేడు) :— అధ్యక్షా, స్వర్గీయ గురుమూర్తి గారు మంత్రిగా వున్నప్పుడు ప్రతిపక్షసభ్యులకు కూడా మంత్రులతో మాట్లాడడానికి అవకాశంవుందని చూపెట్టారు. నేను వారితో ఎప్పుడుమాట్లాడినా ఎన్నో హితంగా, మిత్రవాత్సల్యంతో మాట్లాడేవారు. నేను ఈవుదయం వారి మరణ వార్త విని దుఃఖంతో యిక్కడకు వచ్చినతరువాత ఈ సభలో వారిని గురించిన ఉపన్యాసాలు విన్నతరువాత నా హృదయంలో ఒక ఆశాజ్యోతి వెలుగుతోంది. దేశం ఈనాడు అల్లకల్లోలమైన పరిస్థితిలో వుంది. దేశం ఏమైపోతుందోనని నిరాశా, నిస్పృహాలు వున్నాయి. ఇటువంటి సమయంలో వీరు చనిపోవడంవల్ల నాకు వీరి వంశానికే చెందిన మరి యిద్దరు మూర్తులు జ్ఞాపకానికి వస్తున్నారు. ఒకరు హిందూ మహమ్మదీయ మత కల్లోలం వచ్చినప్పుడు తన ప్రాణాన్ని అర్పించి వారిద్దరినీ ఏకం చేసిన మహాత్మా గాంధీజీ. ఆ తరువాత ఆంధ్రులు తమిళులు ఆంధ్రరాష్ట్రంకోసం పోరాడుతున్న సమయంలో ఆత్మార్పణ చేసిన పొట్టి శ్రీరాములు గారు. మహాత్ముని మరణంతో దేశంలో శాంతి నెలకొల్పబడింది. పొట్టి శ్రీరాములుగారి మరణంతో ఆంధ్రులు ఆంధ్రదేశాన్ని సంపాదించుకున్నారు.

అదే విధంగా ఈనాడు ఆంధ్రదేశంలో పాలకవర్గానికి సంబంధించిన వారిలోని సంక్షోభం దాని ఫలితంగా పక్షపాతాలు స్థాపించిపోయి, సామాన్య ప్రజానీకం అనుభవిస్తున్న ఆందోళన ఈనాడు శ్రీ గురుమూర్తి గారి మరణంతో నివారణ జరిగి, వారి ఆశయాలు నెరవేరుతాయని ఆశిస్తున్నాను. ఇంటిగ్రేషన్ కోసం విశాలాంధ్రకోసం వారు ఎంతో కృషి చేసి ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు ప్రెశిడెంటుగా అహోరాత్రాలు ప్రయత్నంచేసి అప్పుడప్పుడు తెలంగాణా ప్రత్యేక వాదులతో కలిసి ఉంటే మంచిదనే భావం వారిలో కల్పించి మిత్రభావంతో వారి మనస్సులను ఆయన వైపు లాక్కునే విధంగా మాట్లాడుతున్నారు. ఇప్పుడు ఈ సభలో ఆయన గురించి అన్ని పక్షాల నాయకులు చెప్పిన మాటలు వింటుంటే నాకు ఒక ఆశాజ్యోతి మాదిరి కనిపించింది. విశాలాంధ్ర సుస్థిరం చేయడం కోసం ముఖ్యమంత్రిగారు విశాల హృదయంతో అందరితోను సమాన సంబంధాలు ఏర్పాటు చేసుకుని విడిపోవాలనే భావం పోగొట్టాలని మనవిచేస్తున్నాను. విశాలాంధ్ర బలపడడానికి అమాయక ప్రజలు ఆదర్శవంతమైన పరిపాలన పొందడానికి మనం ప్రయత్నాలు చేస్తే గురుమూర్తి గారి ఆత్మ సంతృప్తి చెందుతుంది. అందుకు మనం ఏకోన్ముఖులం కావాలి. గురుమూర్తి గారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ సభా నాయకులు ప్రవేశపెట్టి తీర్మానం నేను బలపరుస్తున్నాను.

శ్రీ ఎమ్. వి. ఎస్. సుబ్బరాజు (కొత్తపేట): —అధ్యక్షా, నిన్నటి రోజున ఇక్కడ లాబీలో ఎంతో ఆప్యాయతతో పలకరించిన మిత్రులు శ్రీ గురుమూర్తి గారు ఈ రోజున మరణించినారనే వార్త వినవలసిన దౌర్భాగ్యం కలగడం చాలా విచారంగా ఉంది. జనంతోబాటు మరణం సహజమే కావచ్చును. బహు బాధాకరమైనది, దుఃఖకరమైనది కూడా. అందులో మిత్రుడు, ప్రజా సేవకుడు గురుమూర్తి గారి మరణం మరీ విచారాన్ని కలుగచేస్తున్నది ఆయనతో గత 13 సంవత్సరాలుగా శాసనసభలో కలిసి పని చేసే భాగ్యం కలిగింది నాకు. ఆయన నమ్మిన పార్టీకి నాయకునికి వినమ్రుడైన కార్యకర్తగా తన యొక్క కర్తవ్యాన్ని నిర్వహించే మనిషి. ఆయనకు గుండె జబ్బు ఉందని చాలా కాలంగా తెలుసు. ఐనా కర్తవ్య నిర్వహణలో వెనుకాడకుండా ఎంతో కష్టపడి పని చేసిన ప్రముఖులలో ఆయన ఒకరు. శాసన సభ్యులందరి యొక్క, ఆంధ్ర ప్రజలందరి యొక్క అభిమానాలు పొందగలిగిన ధన్యజీవి. ఆటువంటి మహనీయుని మరణానికి సంతాపం తెలుపుతూ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానంతో ఏకీభవిస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి): —అధ్యక్షా, కాళేశ్వరరావు గారు ప్రారంభించిన విశాలాంధ్ర మహాసభ తరఫున కాగా పుల్లారెడ్డి గారు మహమ్మదాలీ కరీం ఖాన్ గారు ఇంకా ఇతర మిత్రులు కర్నూలు, విజయవాడ, గుంటూరులలో ప్రచారం చేసి విశాలాంధ్ర సాధించడానికి ప్రయత్నం చేయాలనే సందర్భంగా మొట్టమొదట నేను గురుమూర్తి గారిని

కలిసినాను. ఆ రోజునుంచి ఈ రోజు వరకు వారితో చాలా స్నేహం, ఆప్యాయత నాకు ఉన్నాయి. ఆయన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా ఉనప్పుడు షాప్స్ ఎంప్లాయీస్ ఆక్టును ఇంటిగ్రేట్ చేసారు. దానితో ఆయన ఇంటిగ్రేషనును స్థిరపరచారు. విశాలాంధ్ర కోసం ఆయన కృషి చేసారు. బహుశా విశాలాంధ్ర కోసమే ఆయన ప్రాణాలు అర్పించారు. ఆయన గారు చాలా ఆప్యాయత కలిగిన మనిషి. ప్రతి వారితోను స్నేహంగా ఉండగలిగిన మనిషి. పార్లమెంటరీ సాంప్రదాయాలు బాగా తెలుసు. ఒకసారి పొరపాటు జరిగిందంటే దానిని ఒప్పుకొని మరునాడు దిద్దుకోడానికి పూనుకున్న హుందా కలిగిన మంత్రిగా ఆయన వ్యవహరించారు. ఆయన అనేక సమస్యలకు ముందుండే వాడు. పారిశ్రామిక మంత్రిగా వచ్చిన తరువాత మూలపడిన ఏసిడ్ ఫ్యాక్టరీ వంటివి పునరుద్ధరణ చేసి అమలు చేయడానికి ప్రయత్నం చేసారు. ఆంధ్ర ప్రదేశ్ మొత్తంలో పరిశ్రమలను అభివృద్ధి చేయడం, ఆంధ్ర సమైక్యత కోసం కృషి చేయడం, ఆంధ్ర ప్రదేశ్ స్థిర స్థాయిలో భారత దేశంలో ఉండాలని కోరడం ఆయన ధ్యేయం. మునిస్వామి గారు చెప్పినట్లు, కొందరి మహానుభావుల త్యాగం వల్ల కొన్ని ఆశయాలు సమకూరుతాయెమో అనిపిస్తుంది. పొట్టి శ్రీరాములు గారు ఆ నాటి నాయకుల మధ్య ఉన్న వివాదాల మూలంగా ప్రాణాలు అర్పణ చేసి ఆంధ్ర రాష్ట్రాన్ని ఆయన పరోక్షంగా సాధించారు. గురుమూర్తి గారు నన స్నేహితుల మధ్య ఉన్న స్ట్రాంగ్ కన్విక్షనును గుర్తించారు. దేవుడంటూ ఒకరు ఉంటే ఆయన మంచి తనానికి ఉత్తమ ఆశయాలకు తీటుగా ప్రయత్నాలు జరగాలి. ఈ అల్లకల్లోల రాజ్యంలో శాంతి భద్రతలు, సుఖ శాంతులతో పాటు సమైక్యత నిలబెట్టడానికి దృఢ నిశ్చయంతో కృషి చేయడంవల్ల ఆయన ఆత్మకు శాంతి కలిగించిన వారం అవుతాము. ఆ ప్రయత్నానికి ఆయన పైనుంచి ఆశీర్వదిస్తారని తలస్తూ ఆయనకు జోహార్లు అర్పిస్తున్నాను.

శ్రీ జి. సూర్యనారాయణ (పాయకరావుపేట) :— అధ్యక్షా, మంచి ఆదర్శాలు కల వ్యక్తి గురుమూర్తి గారు. ఇది చాలా విచారకరమైన విషయం. మానవులు పుడుతుంటారు, చస్తుంటారు. మంచి వారిని గురించి మనం వారు చచ్చిపోయిన తరువాత కూడా చెప్పుకుంటాము. వారు చేసిన కార్యకలాపాలు చరిత్రగా ఉంటున్నాయి. అటువంటి వ్యక్తి శ్రీ గురుమూర్తి గారు. ఆయన అకాలమరణం చాలా విచారకరమైన విషయం. ఆయన మంచి ఆదర్శాలు కల వాడు. మంచి సోషల్ మాన్. చాలా ఆదరభావం చూపించే వారు, ఆయనను ఎప్పుడు కలిసినా మన ఇద్దరం ఒకే పొడుగుగా ఉన్నామని నవ్వుతూ పలకరించే వారు. ఏమైనా ప్రజా సమస్యలను తీసుకువెడితే వారి శాఖ వారిని పిలిచి కాదనకుండా సావధానంగా ఆలోచించి పనిచేసి పంపించేవారు. ఈ నాడు అటువంటి వ్యక్తులు చాలమంది ఉండవచ్చు. కాని ఆయన అందరికంటె విశాల హృదయుడు. ఏపార్టీకి చెందిన వారయినా ఎటువంటివారయినా అందరితోనూ భేదభావం లేకుండా సమాన భావంతో మాట్లాడేవారు. అటువంటి మనిషిని

కోల్పోయినందుకు విచారంగా ఉన్నది. అది ఆంధ్ర ప్రదేశ్‌కు తీరని నష్టం అని భావిస్తున్నాను. లోకంలో మంచి చెడూ ఉంటుంది. ఆయన ఆశయాలను చూసి నేర్చుకోవలసినది చాలా ఉంది. ఆయన ఆశయాలను సాధించడానికి పరిపాలకులు లెజిస్లేటర్సు మంచి కార్యక్రమం చేపట్టి అమలు చేసిన నాడు వారి ఆశయాలు నెరవేరుతవి. వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి సానుభూతి సంతాపాలను మా అపోజిషన్ కాంగ్రెసు పార్టీ నుంచి అందచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ వై. వి. వెంకటరావు (వేమూరు) :—అధ్యక్షా, ఇప్పటివరకు పలువురు గౌ. సభ్యులు గురుమూర్తిగారి సేవాతత్పరతగురించి త్యాగనిరతి గురించి మాట్లాడారు. సన్నిహితులు కుడా మాట్లాడారు. నాకు పరిచయం కొద్దికాలంగా ఉన్నది. వారుసంపన్నకుటుంబంలో పుట్టికూడా పెద్దలుచెప్పినట్లుగా బీదప్రజానీకం అంటే ఎంతో అభిమానం గల వ్యక్తి. అటువంటి వారిని కోల్పోయామంటే ఆ లోటును భర్తీ చేసుకోవడం కష్టం. క్లుప్తంగా చెప్పాలంటే వారు మహా మానవుడు. వారు పోవడం చాలా దురదృష్టకరమైన విషయం. ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన సంతాపతీర్మానాన్ని బలపరుస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలియ చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై. చెన్నయ్య (రేపల్లె) :— అధ్యక్షా, గురుమూర్తిగారి మరణం గురించి ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సానుభూతి సంతాప తీర్మానాన్ని బల పరుస్తున్నాను. నేను వారితో 3 సంవత్సరాలనుంచి పరిచయం కలిగి ఉన్నాను. వారు కాంగ్రెసు ప్రెసిడెంటు అయిన తరువాత మరునాటి రోజున ఒక మిత్రునితో పోయి వారిని కలుసుకున్నాం. వారు ఒక బనియను, లుంగితో బయటికి వచ్చారు. వారికి పూల దండలు వేశాము. ఫోటో తీసుకున్నాము. వారు సామాన్య ప్రజానీకానికి అందుబాటులో ఉండేవారు. ఇంగ్లీషు చదువుకోని మాలాంటివారంకూడా శాసనసభకు సభ్యులముగా ఎన్నుకోబడి వచ్చినాము. మమ్ములను కూడా కలుసుకుని చాలా మర్యాద చేశారు. అటువంటి వారు పోయినందుకు విచారిస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కలుగుగాక అనిన్నీ, వారి కుంటుంబానికి సానుభూతి తెలుపుతూ విరమిస్తున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) :— అధ్యక్షా, కొందరు మాత్రమే బ్రతికి వంతకాలం ప్రజల మనుష్యులుగా ఉంటారు. ఆ కోవకు చెందినవారు మన గురు మూర్తిగారు, వాస్తవానికి ఆయన ముందు ఏ సమస్యను పెట్టినా సానుభూతితో పరిశీలించి కొంత సామర్థ్యములో పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేసేవారు. ఆయన కార్మిక మంత్రిగా, పరిశ్రమల మంత్రిగా ఉన్నప్పుడు యిక్కడ సహకార నూలు మిల్లులకు సంబంధించిన సమస్యలు గాని చేనేత పారిశ్రామికులకు సంబం ధించిన సమస్యలుగాని ఆయన ముందు పెట్టినప్పుడు వెను వెంటనే శాకపోయినా మొత్తంమీద ప్రతి సమస్యను కూడా పరిష్కరించాలనే ఆకాంక్ష చూపిస్తూ ఉండేవారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారుగాని మిగతా పెద్దలుచేసిన ప్రసంగాలను బట్టి కూడా ఆయన మొదటి నుంచి చివర వరకు ప్రజల మనిషిగా బ్రతికి

చచ్చిపోయారు అన్న విషయం చాలా స్పష్టమవుతున్నది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నేను దైవాన్ని ప్రార్థిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. అప్పలనాయుడు (శృంగవరపుకోట) :— అధ్యక్షా, పెద్దలు గురుమూర్తిగారు చాలా సౌమ్యమైన వారు. శాంతిమూర్తి. ఒక నిర్మాణాత్మకమైనటువంటి ఒక చక్కని సలహా నివ్వగలిగినటువంటి నాయకులు. వారు ఈ నాడు మనలను విడినాడి పోవడం వల్ల ఈ శాసనసభే కాకుండా మొత్తం నాలుగు కోట్ల ఆంధ్ర ప్రజానీకం శాలూకు భావం కూడా వారి యొక్క అకాల మరణం మీద ప్రసరిస్తున్నది అని భావిస్తున్నాను. ముఖ్యంగా అటువంటి మహా మనిషి, శాంత స్వభావులు ఆదర్శ మూర్తి త్యాగమూర్తి అయినటువంటి నాయకుడు పోవడం చాలా దురదృష్టం. వారి ఆత్మకు శాంతి చేకూరాలనీ వారి కుటుంబానికి సానుభూతినీ ఈ సభ ద్వారా తెలియపరుచు కుంటూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. వి. అప్పారావు (జామి) :—అధ్యక్షా, మిత్రులు శ్రీ గురుమూర్తి గారు అకలంక దేశభక్తుడు. అంతేకాదు. ఆయన యదార్థవాది. ఉత్తమ శ్రేణికి చెందిన మహానాయకుడు, దేశభక్తుడు. ఆయన వాక్పటిమ, వాక్చాతుర్యము, వాక్మాధుర్యము మరుపురానివి. ఆయన దేశానికి స్నేహితుడు, ప్రియుడు. ముఖ్యమంత్రిగారి అనుచరుడు, సహచరుడు. అట్లాంటి ఉత్తమ శ్రేణికి చెందినటువంటి దేశభక్తుని, త్యాగశీలిని కోల్పోయిన మనం చాలా దురదృష్టకరమైన పరిస్థితిలో ఉన్నాము అని వేరుగా చెప్పనక్కరలేదు. ఇది మన శాసన సభ్యులందరికి దేశంలో ఉన్నటువంటి కోటానుకోట్ల ఆంధ్రప్రజానీకానికి చాలా దుఃఖపూరితమైన వార్త అని మనవిచేస్తూ యిట్లాంటి సంఘటనలనుంచి దుఃఖ సముద్రమునుంచి యావద్ ఆంధ్రదేశాన్ని తొలగించవలసిందిగా భగవంతుని ప్రార్థిస్తూ వారి ఆత్మకు శాంతి కలుగచేయాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి నా తరఫున నా పార్టీ తరఫున సానుభూతి తెలియపరుస్తూ శలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ :—గౌరవ సభ్యులారా, రాష్ట్రంలోనేకాకుండా దేశంలో ఉన్నటువంటి సుప్రసిద్ధ నాయకులలో ఒకరు అయినటువంటి గురుమూర్తిగారు అకాల మృత్యువుకు గురికావడం నిజంగా మన అందరి దురదృష్టం అని భావిస్తున్నాను. వారి సుగుణ సంపత్తిని గురించిగాని వారి జీవిత విశేషాలను గురించి గాని వారి జీవితంలో వారు సాధించినటువంటి మంచి కార్యాలను గురించిగాని నేను మరీమరీ చెప్పవలసిన అవసరంలేదు. సభానాయకులు, ప్రతిపక్ష నాయకులు గౌరవ సభ్యు లందరూ వ్యక్తపరచిన అభిప్రాయంతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. నాంతో పాటు వారు మంత్రి కాకపూర్వంనుంచి పరిచయంఉంలేదు. వారు 1962 సంవత్సరంలో మంత్రి అయినతరువాత వారితోనాకు వారిని తరచు కలుసుకొనే అవకాశం కలుగుతూ వచ్చింది. వారిని బాగా తెలుసుకోగలిగాను. వారు మంచిశాంతిస్వభావులు. వారియొక్క అన్నింటికంటేకూడా వారి ఉదాత్తమైన భావాలు. వారికి జీవితంలో ముఖ్యంగా బీద ప్రజలకోసం వారు చేసినటువంటి సేవ చిరస్మరణీయం అని నేను అనుకుంటున్నాను. వారి సుగుణసంపత్తిని

నైతేనేం, వారు చేసినటువంటి మంచి కార్యాలవల్లనైతేనేం ప్రజలయొక్క ఆదరాభిమానాలను చూరగొనడమే కాకుండా ముఖ్యంగా ఓక ప్రజలయొక్క మన్ననలను పొందారనుకుంటాను. ఈ రోజు వుదయం రేడియోలో గురుమూర్తిగారి మరణవార్త విన్నప్పుడు నేను చాలా బాధపడ్డాను. నేను హైదరాబాదు పట్టణంలో వున్నప్పుడు ప్రతిరోజు సాయంకాలము వాకింగ్‌కి పోయినప్పుడు వారిని చూస్తూవుండేవాడిని. వారితో ఏ విషయం గురించి చెప్పినప్పటికీ సానుభూతితో పరిశీలించి సాధ్యమైనంతవరకు చేస్తూవచ్చేవారు. వివిధమైన హోదాలలో తమ ధర్మాన్ని, విధులను శక్తివంతంగా, సమర్థనీయముగా నిర్వహించిన వారిలో వారు ఒకరు. రాష్ట్రమూ, దేశమూ ఎదుర్కొంటున్న ప్రస్తుత క్లిష్ట పరిస్థితులలో అనుభవజ్ఞులైన గురుమూర్తిగారి మరణం తీరని లోటు అని భావిస్తున్నాము. వారి ఆత్మకు శాంతిని ఒసంగుగాక అని భగవంతుని ప్రార్థిస్తూ గౌరవ సభ్యులు 2 నిముషాలు మౌనంగా నిలబడాలని కోరుతున్నాను.

The question is :

"This House places on record its deep sorrow at the demise of Sri B. V. Guru Murthy, Member, Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

The motion was adopted *nem con* all the Members standing.

BUSINESS OF THE HOUSE.

Mr. Speaker :— I have two announcements to make :

(1) "I am to announce that the amendments to the motion of thanks to the Governor's address will be received by the Secretary, Legislature Department upto 11.00 a. m- tomorrow, i.e. 12-2-1970."

(2) "I am to announce that the questions posted for today, will be taken up day-after-tomorrow, i.e. 13-2-1970."

Now, the House adjourns, as a mark of respect to Sri B. V. Gurumurthy, till 8-30 a. m. tomorrow.

The House then adjourned till Half-past-Eight of the Clock on Thursday, the 12th February, 1970)